
# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 30 నవంబర్ 2025 | 16 పేజీలు





2లో

## తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారం

**కాజిపేట్ రైల్వే యూనిట్ పరిశీలించిన కిషన్ రెడ్డి**

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పరిశీలించారు. కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను శనివారం కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు.



- స్థానికంలో బిఆర్ఎస్ పట్టు నిలుపుకునేనా..!
- ఎన్నికలేమో లోకల్..వ్యూహాలు మాత్రం స్టేట్ లెవల్...
- ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావం బిఆర్ఎస్‌కు కలిసోచ్చేనా..?
- ఇప్పటికే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న అధికార కాంగ్రెస్..
- బిసీ రిజర్వేషన్‌ల వివాదం ఏ పార్టీకి అనుకూలం..?
- గ్రామాల్లో పార్టీల వైజుగా బేరీజులు వేసుకుంటున్న ప్రజలు..

## 'గులాబీ' పట్టుకు పరీక్ష..

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 'గులాబీ' పార్టీ బిఆర్ఎస్ పట్టు నిలుపుకునేనా అనే చర్చ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. బిఆర్ఎస్‌కు ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావం కలిసోచ్చేనా అనే విధంగా పలువురు గ్రామాల్లో చర్చలు కొనసాగుతున్నాయి. పార్టీ గుర్తులు లేకుండా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయి బలం కీలకంతో పాటు క్యాడర్ పనితీరుపైనే ఆశలు ఉన్నాయి. బిసీ రిజర్వేషన్‌ల వివాదంతో కోట తగ్గినా కానీ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని కొందరి వాదన. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక ఎన్నికల వాతావరణంతో రాజకీయాల్లో వేడి రాజు కుంది. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకు న్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత తన ఉనికిని చాటుకోవాలని భావి స్తున్న బిఆర్ఎస్ మాత్రం పంచాయతీ ఎన్నికల్లో తన సంప్రదాయ ఓటు బ్యాంకు, క్షేత్ర స్థాయి బలాన్ని నమ్ముకుని పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తోంది.

2లో

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

## శానిటేషనే అసలు సమస్య

- ఎంజిఎంలో మారని శానిటేషన్ విధానం
- ఎక్కడ పడితే అక్కడ మెడికల్ వేస్టేజ్
- వృధాగా పారుతున్న డ్రైనేజీ, మురికి నీరు
- దుర్గంధ భరితంతో నిండిన పేషంట్ వార్డులు
- ముక్కులు మూసుకుంటున్న పేషంట్ బంధువులు
- చోద్యం చూస్తున్న పాలనధికారులు, ప్రజా ప్రతినిధులు

2లో





వరంగల్ సిటీ నవంబర్ 29 ప్రభాతవార్త : కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టుగా మారుతుంది చికిత్స కోసం ఎంజీఎం కు వచ్చిన రోగుల పరిస్థితి. ఉన్న రోగం తగ్గించుకోవడానికి వచ్చిన రోగులకు ఎంజీఎం సిబ్బంది నిర్లక్ష్యం కొత్త రోగం వచ్చేలా ఉందని భయపడుతున్నారు. రోడ్లపైనే చెత్త చెదారం ఉండద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భరత్ పేరుతో క్లీన్ చేస్తున్నారు. శుభ్రంగా ఉండాల్సి న ఎంజిఎం లాంటి పెద్దస్పాత్రుల్లో స్వచ్ఛ భారత్ కు అవకాశం కల్పిస్తున్నారు. వరంగల్ ఎంజీఎం లో పేషెంట్ ను చూడడానికి వచ్చిన బంధువులకు సందర్శకులకు చెట్ల కింద మెట్ల కింద దుర్గంధ భరిత వాతావరణంలో ఉండాల్సి న పరిస్థితులు ఏర్పడుతున్నాయి.



## మేడారానికి జాతీయ హోదా లేనట్టే..

- జాతీయ హోదా ఇవ్వలేమని తేల్చి చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- కేంద్ర గిరిజన, పర్యాటక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తాం
- జాతీయ హోదా కల్పన అధికార పార్టీ నేతల హామీ నీరు గారినట్టేనా..?
- మేడారంపై కేంద్రానికి చిన్న చూపేందుకంటున్న ఆదివాసీలు
- గత 10 సంవత్సరాల వ్యయంపై కేంద్రం ఆరాతీస్తున్నట్లు వినికిడి
- జాతీయ హోదా ఇస్తే ములుగులో కమలం బలపడుతుందని సంకేతాలు...

2లో

# 'గులాబీ' పట్టుకు పరీక్ష...

స్థానికంలో బిఆర్ఎస్ పట్టు నిలుపుకునేనా..!

ఎన్నికలేమో లోకల్..వ్యూహాలు మాత్రం స్టేట్ లెవల్...

ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావం బిఆర్ఎస్‌కు కలిసొచ్చేనా..?

ఇప్పటికే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న అధికార కాంగ్రెస్..

బీసీ రిజర్వేషన్‌ల వివాదం ఏ పార్టీకి అనుకూలం..?

గ్రామాల్లో పార్టీల వైజుగా బేరీజులు వేసుకుంటున్న ప్రజలు..

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 'గులాబీ' పార్టీ బిఆర్ఎస్ పట్టు నిలుపుకునేనా అనే చర్చ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. బిఆర్ఎస్‌కు ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావం కలిసొచ్చేనా అనే విధంగా పలువురు గ్రామాల్లో చర్చలు కొనసాగుతున్నాయి. పార్టీ గుర్తులు లేకుండా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయి బలం కీలకంతో పాటు క్యాడర్ పనితీరుపైనే ఆశలు ఉన్నాయి. బీసీ రిజర్వేషన్‌ల వివాదంతో కోట తగ్గినా కానీ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని కొందరి వాదన. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక ఎన్నికల వాతావం ంణంతో రాజకీయాల్లో వేడి రాజుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత తన ఉనికిని చాటుకోవాలని భావిస్తున్న బిఆర్ఎస్ మాత్రం పంచాయతీ ఎన్నికల్లో తన సంప్రదాయ ఓటు బ్యాంకు, క్షేత్రస్థాయి బలాన్ని నమ్ముకుని పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తోంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగకపోయినా, అధికార, ప్రతిపక్ష పార్టీల మద్దతుదారులు బరిలో ఉంటారు. ఈనేపథ్యంలో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తమ బలం ఇంకా చెక్కు చెదరలేదని నిరూపించుకోవాలని బిఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. పార్టీ అధినేత కేసిఆర్ స్వయంగా రంగంలోకి దిగి, జిల్లా నేతలకు అందుబాటులో ఉంటూ, అభ్యర్థులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే బీసీ రిజర్వేషన్‌ల అంశం బిఆర్ఎస్‌కు సవాలుగా మారింది. గతంలో 42% ఉన్న బీసీ కోటా ఈసారి సుమారు 17% శాతానికి తగ్గడంతో, ఈవిషయంలో ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ బిఆర్ఎస్ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ప్రామిస్‌లను అమలు చేయకపోవడం ద్వారా బీసీల మద్దతులను కోల్పోతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ రిజర్వేషన్‌ల వివాదం ఎన్నికల ఫలితాలపై ఏ మేరకు ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ సైతం ఈ ఎన్నికల్లో తమ హవా కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఈసారి ఎన్నికల్లో సర్పంచ్‌ల ఆత్మహత్యలు, గత ప్రభుత్వ హయంలో సర్పంచ్‌లకు నిధులు రాకపోవడం వంటి అంశాలు కూడా చర్చకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల మధ్య బిఆర్ఎస్ తమ పట్టును నిలుపుకుంటుందా లేక కొత్త రాజకీయ సమీకరణాలు చోటుచేసుకుంటాయి అనేది డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో జరిగే మూడు విడతల పోలింగ్ ఫలితాల తర్వాత స్పష్టమవుతుంది. ఏది ఏమైనా కానీ జిల్లాలో మాత్రం ఈసారి పరువు నిలుపుకునే విధంగా రాజకీయ పార్టీలు విశ్వ ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఇప్పటికే బరిలో ఉండే అభ్యర్థులు సైతం అనేక కోణాల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమై పోయారు. ఎక్కడా చూసిన కానీ గ్రామ పంచాయతీ ఎన్నికల ముచ్చట్లే వినిపిస్తున్నాయి. కొంతమంది అభ్యర్థులు ఏకంగా ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు వివిధ రూపాల్లో పాల్గొంటూ వారి మార్క్ చూపించుకుంటున్నారు. సినిమాలలోని కామెడీ రూపాల్లో సర్పంచ్ ఎన్నికల పట్ల వచ్చిన సన్నివేశాలను మించి అభ్యర్థులు ప్రవర్తిస్తున్నారు. 28వ తేదీన అష్టమి కావడంతో బరిలో నిల్చునే అభ్యర్థులు నామినేషన్ దాఖాలు చేయడానికి వెనుకాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని మొగుళ్లపల్లి మండలం ఇస్సి పేట, పాత ఇస్సిపేట గ్రామాలకు చెందిన 10మంది రౌడీషీటర్లను తహశీల్దార్ ఎదుట మొగుళ్లపల్లి ఎస్సై అశోక్ బైండోవర్ చేశారు. మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి, కొత్తపల్లి గోరి మండలాల్లో పోలీసులు అసాంఘీక కార్యక్రమా పాలపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ స్థాయిలో జరిగే ఈ ఎన్నికల పట్ల జిల్లా పోలీస్ బాస్ ప్రత్యేక నజర్ పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను, నామినేషన్ దాఖాలు చేస్తున్న అభ్యర్థుల వివరాలను సేకరించినట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా సమస్యా త్మక గ్రామాల్లో పోలీసు అధికారులు పర్యటిస్తు సూచనలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.



# శానిటేషనే అసలు సమస్య

ఎంజిఎంలో మారని శానిటేషన్ విధానం

ఎక్కడ పడితే అక్కడ మెడికల్ వేస్టేజ్

వృధాగా పారుతున్న డ్రైనేజీ, మురికి నీరు

దుర్గంధ భరితంతో నిండిన పేషంట్ వార్డులు

ముక్కులు మూసుకుంటున్న పేషంట్ బంధువులు

చోద్యం చూస్తున్న పాలనధికారులు, ప్రజా ప్రతినిధులు

**వరంగల్ సిటీ నవంబర్ 29 ప్రభాతవార్త :** కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టుగా మారుతుంది చికిత్స కోసం ఎంజిఎం కు వచ్చిన రోగుల పరిస్థితి. ఉన్న రోగం తగ్గించుకోవడానికి వచ్చిన రోగులకు ఎంజిఎం సిబ్బంది నిర్లక్ష్యం కొత్త రోగం వచ్చేలా ఉందని భయపడుతున్నారు. రోడ్లపైనే చెత్త చెదారం ఉండద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భరత్ పేరుతో క్లీన్ చేస్తున్నారు. శుభ్రంగా ఉండాల్సిన ఎంజిఎం లాంటి పెద్దాస్పత్రుల్లో స్వచ్ఛ భారత్ కు అవకాశం కల్పిస్తున్నారు. వరంగల్ ఎంజిఎం లో పేషెంట్ ను చూడడానికి వచ్చిన బంధువులకు సందర్శకులకు చెట్ల కింద మెట్ల కింద దుర్గంధ భరిత వాతావరణంలో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**మెడికల్ వేస్టేజ్..**

ఎంజిఎం ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు ఉపయోగించిన సిరంజిలు నీడిల్స్, మెడికల్ వేస్టేజ్ ఆస్పత్రిలో ఎక్కడ చూసినా దర్శనం ఇస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులే కాకుండా ప్రైవేట్ ఆస్పత్రుల్లో సైతం మెడికల్ వేస్ట్ ను భద్రపరిచి డిస్పోస్ చేయాల్సిన అవసరం ఉందని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. మెడికల్ వేస్టేజ్ పై ఆసుపత్రి సిబ్బందికి అవగాహన ఉందో లేదో తెలియదు గాని పేషెంట్ల పై నిర్లక్ష్యం తగదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ వేస్టేజ్ తో కొత్త రోగంతో పాటు పాదచారులను అభద్రత భావానికి గురిచేస్తాయని చెబుతున్నారు. శానిటేషన్ కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నాయని నిర్వాహకుల నిర్లక్ష్యం మంచిది కాదని సూచిస్తున్నారు. పేద ప్రజల దేవాలయం లాంటి ఎంజిఎం లో రోగులపై ఆస్పత్రి పరిపాలన అధికారుల ఆశ్రద్ధ మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ఎంజిఎం లో శానిటేషన్ పై జరుగుతున్న నిర్లక్ష్యాన్ని కట్టడి చేయాలని వేడుకుంటున్నారు.

**మనకెందుకు..**

చికిత్స కోసం ఎంజిఎంకు వస్తున్న రోగుల కనీస అవసరాల విషయంలో సంబంధిత నిర్వాహకులు, పరిపాలన అధికారులు తొంగి చూడడం లేదని రోగుల బంధువులు సందర్శకులు విమర్శిస్తున్నారు. వచ్చామా తంభింగ్ వేసామా వెల్లామా అన్నట్టుగా ఆసుపత్రికి సిబ్బంది వ్యవహరిస్తున్నారని చికిత్స కోసం కొచ్చిన బాధితులు ఆరోపిస్తున్నారు. దుర్గంధ భరితమైన వాసనతో ఒక్క గంట కూడా వార్డుల్లో నిలబడలేక పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఒక్కో పేషెంట్ సుమారు రెండు మూడు రోజుల నుంచి పక్షం మాసం వరకు ఉండాల్సిన పరిస్థితులు ఉంటాయని అలాంటి పేషంట్ల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎవరివైనా ప్రాణాలేనని వారు కూడా మనుషులేనని గుర్తించాలని వేడుకుంటున్నారు. పేషంట్ల వసతులపై నిర్లక్ష్యం వహిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సామాజికవేత్తలు నగర ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజల

# చిరకాల స్వప్నం సాకారం

కాజీపేట్ రైల్వే యూనిట్ పరిశీలించిన కిషన్ రెడ్డి.....

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పరిశీలించారు. కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను శనివారం కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీబిజయ్ కుమార్ రత్, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్, ఆర్‌విఎన్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.వి. సాయిప్రసాద్, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్ మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. రైల్వే తయారీ యూనిట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. పనుల పురోగతిని ఆయన సమీక్షించారు మరియు నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారమవుతోందని అన్నారు. 2023లో కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ నిర్మాణానికి గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రూ. 521 కోట్ల వ్యయంతో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్) ఈ ప్రాజెక్టును అమలు చేస్తోందని ఆయన తెలియజేశారు. మెయిన్ షాప్, టెస్ట్ షాప్, పెయింట్ షాప్, స్టోర్ వార్డ్, అడ్మిన్ బ్లాక్, రెస్ట్ హౌస్, క్యాంటీన్, సెక్యూరిటీ, టాయిలెట్ బ్లాక్స్, బౌండరీ వాల్, ఆర్‌యుబి, అంతర్గత రైల్వే ట్రాక్, రోడ్లు, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ మరియు క్యాంటీన్‌లను ఆర్‌ఎంయులో నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇంకా, 1 మెగావాట్ల పైకప్పు సోలార్ ప్లాంట్, సహజ పగటిపూట లైటింగ్ మరియు సహజ వెంటిలేషన్, ఎల్ఇడి లైటింగ్, మురుగునీటి శుద్ధి కర్మాగారం, వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్, వర్షపు నీటి సేకరణ మొదలైన పనులు కూడా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. 75 పనులు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టును వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర మంత్రి తెలియజేశారు. 16 కోచ్ రేక్‌లను తయారు చేయాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. రాబోయే రైల్వే తయారీ యూనిట్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతంలోని యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధిని కల్పిస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. గౌరవనీయ ప్రధాన మంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు, అవి వందే భారత్ రైళ్లు, విద్యుదీకరణ, కొత్త రైళ్లు, అమృత్ స్టేషన్లు, మొదలైనవి కావచ్చు. ముందుగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్టు ముఖ్యాంశాలను చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సాయిప్రసాద్ మీడియాకు వివరించారు. ఉదయం ఉదయం, శ్రీ బి. కిషన్ రెడ్డి వరంగల్ రైల్వే స్టేషన్‌ను కూడా పరిశీలించారు, అక్కడ రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు ప్రయాణికుల అనుభవాన్ని పెంచడం లక్ష్యంగా స్టేషన్‌లో అందించిన ప్రయాణికుల సౌకర్యాలు మరియు సౌకర్యాలను ఆయన సమీక్షించారు. దక్షిణ మధ్య రైల్వే సీనియర్ అధికారులు హాజరయ్యారు.



# మేడారానికి జాతీయ హోదా లేదు...

జాతీయ హోదా ఇవ్వలేమని తేల్చి చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

కేంద్ర గిరిజన,పర్యాటక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తాం

జాతీయ హోదా కల్పన అధికార పార్టీ నేతల హామీ నీరుగారినట్టేనా..?

మేడారంపై కేంద్రానికి చిన్న చూపేందుకంటున్న ఆదివాసీలు.

గత 10 సంవత్సరాల వ్యయంపై కేంద్రం ఆరాతీస్తున్నట్లు వినికిడి.

జాతీయ హోదా ఇస్తే ములుగులో కమలం బలపడుతుందని సంకేతాలు...

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం జాతర కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన గిరిజనుల జాతర మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాలని పలు వేదికలుగా అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ పౌర్ణమి రోజులలో అశేష భక్త జనం మధ్యన మేడారం సమ్మక్క సారలమ్మ ను గిరిజన పూజారులు తమ ఆచార సాంప్రదాయాలతో వనం నుండి గద్దె పైకి తోడుకొని వస్తారు.ఈ మహా జాతరకు సుమారు కోటిన్నర మందికి పైగా భక్తులు హాజరవుతారు. ఇంతటి ప్రఖ్యాతిగాంచిన మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వం అనేకసార్లు కేంద్రాన్ని కోరుతున్న విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి ఇప్పటివరకు ఎన్నో ప్రతిపాదనలు వెళ్ళినా ఇంతవరకు జాతీయ హోదా లభించలేదు. దేశంలో ఇప్పటివరకు ఏ జాతరకు జాతీయ హోదా ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆ క్రమంలో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించలేమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించే అంశాన్ని కేంద్ర గిరిజన,పర్యాటక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మేడారంకి జాతీయ హోదా కల్పనకి కృషి చేస్తామన్న అధికార పార్టీ నేతల హామీ నీరుగారినట్టేనా అని ప్రతిపక్ష పార్టీ ఆరోపణలు చేస్తున్నట్టు సమాచారం.ఆదివాసిల ఆరాధ్య దైవం మేడారం పై జాతీయ హోదా కల్పించడంలో కేంద్రానికి చిన్న చూపేందుకని అంటున్న ఆదివాసీల ప్రశ్నకు కమలనాధులు ఏ విధంగా మేడారం అభివృద్ధికి సహకరిస్తారో చూడాలి. అయితే మరో కోణంలో మేడారం జాతర కి గడచిన పది సంవత్సరాలుగా ఖర్చు చేసిన వ్యయం పై కేంద్రం ఆరాతీస్తున్నట్లు సమాచారం. మేడారంకి జాతీయ హోదా ఇస్తే ములుగులో కమలం బలపడుతుందని సంకేతాలు కూడా ఉన్నాయి.



# ఎంపీడీవోకు ఉపాధ్యాయ సంఘాల ఘనసన్మానం

**దేవరుప్పుల, నవంబరు 29 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలానికి గ్రూప్-1 ద్వారా నూతనంగా నియమితులైన ఎంపీడీవో మేనక, ఎంపీఓ వెంకటేశ్వర్లను మండల ఉపాధ్యాయ సంఘాలు శనివారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేష్ మాట్లాడుతూ నూతన అధికారులకు అభినందనలు తెలిపారు. తమ పరిపాలన నైపుణ్యం, కృషితో మండలాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ వర్గం తరఫున మండల అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాన్ని అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మేనక మాట్లాడుతూ మీలాంటి అనుభవజ్ఞుల మేధావుల సలహా, సహకారంతో మండలాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు మా వంతు కృషి చేస్తాంమని పేర్కొన్నారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉపాధ్యాయులు చక్కటి శిక్షణ పొంది ఎన్నికల నిర్వహణను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యుటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్, పీఆర్టీయు, సంఘాలతోపాటు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి , వరప్రసాద్, శంకరయ్య, శ్రీనివాసచారి, సత్తయ్య, తిరుపతిరెడ్డి, కీమా, పద్మాదేవి, సుహాసిని మాధవి మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కరెంట్ షాక్ తో మహిళ మృతి

**రియల్ ఎస్టేట్ వ్యాపారి నిరక్ష్యంతో ఘటన**

**వరంగల్ క్రైం నవంబర్29 ప్రభాతవార్త**



రియల్ ఎస్టేట్ వ్యాపారి కరెంట్ తీగలను కట్ చేసి నిరక్ష ్యంగా వదిలేయడంతో సుక్కమ్మ అనే మహిళ ఆమె పెంపకం గేదె కరెంట్ షాక్ తో అక్కడికక్కడే మృతిచెందారు. మృతురాలి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం పెండ్యాల సుక్కమ్మ వయస్సు 58 సంవత్సరాలు జక్కలొద్ది గ్రామానికి చెందిన ఆమె తన సొంత గేదెలు కాసుకుంటూ ఇంటింటికి పాలు అమ్ముకొని జీవనం సాగిస్తుండేది. శుక్రవారం రోజున గేదెలు మేపడానికి తీసుకొని పోయి సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానంతో కుటుంబ సభ్యులు, బంధువులు రాత్రంతా వెతికన దొరక లేదని తెలిపారు. శనివారం ఉదయం 7 గంటల సమయంలో జక్కలొద్ది ప్రాంతంలోని దుగ్యాల శ్రీనివాస్ రావు వెంచర్ లోని కరెంట్ స్తంభాలకు ఉన్న తీగలను కట్ చేసి నిరక్ష ్యంగా వదిలేయడంతో కరెంట్ షాక్ తగిలి చనిపోయినట్టు గుర్తించారు. దుగ్యాల శ్రీనివాస రావు వెంచర్ యాజమాన్యం, విద్యుత్ అధికారుల నిరక్ష ్యం కారణంగా తమ తల్లి, పెంపకం గేదె చనిపోయిందని మృతురాలి కుమారుడు రాజు వెల్లడించారు. సంఘటన విషయం తెలుసుకున్న మామునూరు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు సమాచారం.

## మంచినీటి సమస్య తీర్చండి మహాప్రభో..!

**బచ్చన్నపేట, నవంబరు 29 ప్రభాతవార్త :**



గత నెల రోజులుగా కట్కూర్ గ్రామంలోని పదో వార్డులో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదని పదో వార్డు ప్రజలు ఆరోపించారు. గ్రామపంచాయతీ సంబంధించిన బోరు నీళ్ళు మిషన్ భగీరథ మంచినీళ్లు రెండు నెలరోజులు ఉండి రాకపోవడంవల్ల వేరేవాళ్లు నుండి మంచినీళ్లు ఎత్తుకు రావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఎలాంటి బదులు ఇవ్వలేదని ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను తీర్చాలని వారు కోరారు.

## ఓటుహక్కును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**రఘునాథపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త :**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఒక వజ్రాయుధమని, ప్రజలు ఓటును ఎలాంటి డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛా యుతమైన వాతావరణంలో స్వచ్ఛందంగా వెళ్లి ఓటు హక్కు ఉన్న వారందరూ తమ ఓటు హక్కును ఉపయోగించి ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి రవి కిరణ్ జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, జిల్లా ఎన్నికల అధికారి రవి కిరణ్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నిడిగొండ గ్రామంలో ప్రజలకు ఓటు హక్కు అవగాహనపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళాజాత ప్రదర్శన ద్వారా ప్రజలకు ఓటు హక్కును ఎలావినియోగించు కోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, గట్ట గళ్ళ సంజీవ, భానోత్ గణేష్, కారు పోతుల సోమయ్య, కెమెడీ కనకరాజు, అనపర్తి సప్న, బీ.చంద్రశేఖర్, పన్నీరు కనకరాజు, రంజాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిప్పర్ లారీ ఢీకొని వృద్ధురాలు మృతి

**భూపాలపల్లి టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త:**



కొంపెల్లి గ్రామ సమీపంలో టిప్పర్ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గూడెప్పాడు గ్రామానికి చెందిన గంప సమ్మక్క (65) తన మనవరాలు చూసేందుకు మూడు రోజుల క్రితం గుడాడుపెల్లి గ్రామానికి వచ్చి శనివారం తన ఇంటికి వెళ్లడానికి ఆమె మనవడు సంతోష్ తో టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై భూపాలపల్లి వైపు వస్తుండగా కొంపెల్లి గ్రామం వైపు వస్తున్న కంకర తో నిండిన టిప్పర్ డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా వాహనం నడపడంతో ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఢీకొట్టడంతో గంప సమ్మక్క రోడ్డుపై పడిపోగా లారీ వెనుక టైరు తలపై నుంచి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.. మృతురాలి కొడుకు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్స్పెక్టర్ డి నరేష్ కుమార్ తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీజెండా ఎగరాలి

**- గ్రామాల వారీగా బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు**

**బచ్చన్నపేట, నవంబరు 29 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలపరిధి గ్రామాల స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నీ స్థానాల్లోను బీఆర్ఎస్ పార్టీ మద్దతు దారులను గెలిపించి గులాబీ జెండా ఎగురవేయాలని, ఆపార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి తెలిపారు. రెండవ విడత ఖరారు అయిన అభ్యర్థులు బచ్చన్నపేట గంధమల్ల నరేందర్, లక్ష్మాపూర్ నూకల కల్పన రాజిరెడ్డి, బండనాగారం గూడెంల ప్రభాకర్, కేసిరెడ్డిపల్లి ఆరె రవిలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నిక కమిటీ నిర్వాహకులు ఇర్రి రమణారెడ్డి, గంగం సతీష్‌రెడ్డి, భావండ్ల కృష్ణంరాజు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, కల్లూరి అనీల్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, శిద్ధిరాంరెడ్డి, అజీమ్, కొండి వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## వెల్ది గ్రామసర్పంచ్ ఏకగ్రీవం

**- సింగిరెడ్డి సునిత శ్రీనివాస్‌రెడ్డి నియామకం**

**రఘునాథపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త :**



గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామం నుండి సింగిరెడ్డి సునిత శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా ఒక్కరే నామినేషన్ రావడంతో సర్పంచ్ గా ఏకగ్రీవం అయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభ్యర్థిత్వాన్ని బలపర్చిన యువకులు, మహిళలు, గ్రామస్థులు, పలు పార్టీల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ

**ఇప్పటివరకు 167 మొబైల్ ఫోన్ల రికవరీ**

**భూపాలపల్లి టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త:**



సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్ లు రికవరి చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని భూపాలపల్లి పట్టణ సీఐ డి నరేష్ కుమార్ తెలిపారు.. భూపాల్ పల్లి స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 297 మొబైల్ ఫోన్లు పోగొట్టుకోగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను గుర్తించి బాధితులకు ఇప్పటివరకు సుమారు 167 ఫోన్లు ఇప్పించడం జరిగిందని .. పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్లను తిరిగి బాధితులకు శనివారం అందించడం జరిగిందని సిఐ తెలిపారు.. ఈ సందర్భంగా స్టేషన్ కానిస్టేబుల్ సుంకే మహేష్ ను సీఐ నరేష్ కుమార్ అభినందించారు.

## సర్పంచ్‌గా నామినేషన్ వేసిన నీలం వనమాల

**రఘునాథపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా నీలం వనమాల నామినేషన్ వేశారు. శనివారం రఘునాథపల్లి గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు. మహిళలతో కలిసి భారీగా ర్యాలీగావెళ్లి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమంకోరే ఏకైకపార్టీ అని, ప్రజల మద్దతుతో ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈగ్రామానికి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సేవచేసే అవకాశం రిజర్వేషన్ ద్వారా కలిగినందుకు గ్రామ, ప్రజలందరికీ, యువకులకు, మహిళలకు. విద్యావంతులకు, ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలు అందరు కూడా మంచి మనసుతో ఆదరించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వార్డ్‌కు నామినేషన్ వేసిన ఇమ్మడిశెట్టి శ్రీకన్య శివరాం

**రఘునాథపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త :**



రఘునా థపల్లి మం డల కేంద్రంలోని 2వార్డు సభ్యు లుగా ఇమ్మడిశెట్టి శ్రీకన్య శివరాం శనివారం నామి నేషన్ దాఖలు చేశా రు. రఘునాథ పల్లిలోని రెండో వార్డు అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు.

కాటారం వార్త

## దేశ ప్రగతికి పౌర హక్కుల పరిరక్షణ కీలకం

**-మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రామస్వామి**

**-గడ్డిగానిపల్లిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం**

భూపాలపల్లి టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త




పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా జంగేడు పరిధిలోని గడ్డిగానిపల్లి గ్రామంలో తహశీల్దార్ భూపాలపల్లి అదేశాల మేరకు శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. సమావేశంలో హాజరైన మండల గిర్దవరి రామస్వామి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ..పౌర హక్కుల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు, చట్టం ప్రకారం సమాన రక్షణ, మానవ గౌరవం కల్పించడం, తద్వారా సమాజంలో సహనం, సమానత్వం, సామరస్యాన్ని ప్రోత్సహించడం వంటి వాటిపై జరుపుకోవడం ద్వారా వివరించారు. పౌరుల హక్కుల గురించి అవగాహన కల్పించడం, వివక్షను అంతం చేయడం ప్రజాస్వామ్య విలువలను పరిరక్షి ంచడం వంటి అంశాలపై వివరించారు. ఏఎస్సై పున్నంచందర్, జీపిఓ బండి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది వరుణ్, తరుణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసు-న్యాయ వ్యవస్థల మధ్య సమన్వయం అత్యంత కీలకం

**-జిల్లా జడ్జి రమేష్ బాబుని కలిసిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్జ్ రమేష్ బాబుని కలిసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ శనివారం మర్యాద పూర్వకంగా పూల మొక్కను అందజేసి కలిశారు. ఈసందర్భంగా చట్టం-శాసన వ్యవస్థ సమన్వయం, శాంతి భద్రతల నిర్వహణ, కేసుల వేగవంతమైన పరిశీలన వంటి అంశాలపై పరస్పర చర్చలు జరిపారు.జిల్లాలో న్యాయ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ మధ్య మరింత సమన్వయం పెంపొందించేందుకు చేపడుతున్న చర్యలపై కూడా ఎస్పీ జిల్లా జడ్జికి వివరాలు అందించారు. జిల్లాలో శాంతి భద్రతల స్థితిగతులు, నేరాల నియంత్రణ, పౌరులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పోలీసు-న్యాయ వ్యవస్థల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఇరువురు అభిప్రాయపడ్డారు.



## ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముఖ్య సూచనలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల నిర్వహణలో లాజిస్టిక్స్, మాన్‌పవర్ వినియోగం, నామినేషన్ స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో రిటర్నింగ్



అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే దశ నుండి గెలుపొందిన అభ్యర్థుల జాబితా ప్రకటన వరకు నిర్వర్తించే ప్రతి పని అత్యంత బాధ్యతాయుతమైందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగించేందుకు స్టేజ్-2 అధికారులు పర్యవేక్షణ, సమన్వయం, భద్రత, పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రతి పంచాయతీకి అవసరమైన స్టేజ్-2 సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. తదుపరి మాస్టర్ ట్రైనర్లు కూసనపు కిరణ్‌కుమార్, రాజేంద్రప్రసాద్ స్టేజ్-2 అధికారుల విధులు, బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ృ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఎంపీడీవోలు, స్టేజ్-2 అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేస్తేనే అవకాశాలు వస్తాయి

**-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

భూపాలపల్లి టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త



యువజన కాంగ్రెస్‌లో కష్టపడి పని చేస్తే అవకాశాలు వస్తాయని అందుకు ఉదాహరణ మీ అందరితో కలిసి పనిచేసిన బట్టు కరుణాకర్ రే నిదర్శనమని హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్‌లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాబోయే స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో రాష్ట్రవ్యాప్తంగా గెలిపించాలని వారు కోరారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి నూతన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లా అధ్యక్షులు కరుణాకర్‌కు పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి పార్టీ గెలుపు కోసం కష్టపడాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

## సిఐటియు రాష్ట్ర ఐదోవ మహాసభలను జయప్రదం చేయండి

భూపాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సి ఐ టి యు తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలను డిసెంబరు 7, 8, 9, తేదీలలో మెదక్ పట్టణంలో నిర్వహిస్తున్నామని, రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బందు సాయిలు తెలిపారు.. మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర మహాసభల్లో సింగరేణి, కాంట్రాక్ట్, జెన్కో , హమాలి, ఆశా వర్కర్ల, అంగన్వాడీ టీచర్ల, మధ్యాహ్న భోజన కార్మికుల, ఆర్పీల , వివోలా, ఆటో, బిల్డింగ్ , షాపు గుమాస్తాల, ప్రవేట్ స్కూల్ లలో పనిచేసే టీచర్స్ డ్రైవర్ల సమస్యలు, హాస్పటల్లో మెడికల్ షాపులలో పనిచేసే కార్మికుల సమస్యలు తదితర కార్మికుల సమస్యలపై ప్రణాళిక రూపొందించి మహాసభలో ప్రవేశపెట్టి రాబోయే కాలంలో సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించి హక్కులు సాధిస్తామని అన్నారు. మోడీ సర్కారు ఇటీవల కాలంలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుకోడ్లుగా చేసి కార్మికులకు వ్యతిరేకంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను చేయటం అన్యాయం అన్నారు, అట్టి లేబరు కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు, పని గంటలు వెంచడము అన్యాయం, కార్మికుల మీద పనిభారం పెంచడం దుర్మార్గం, వేతనాలు తగ్గించడం, అయ్యారు చట్టం లేకుండా చేయటం, మోడీ సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలు అన్నారు. రాష్ట్ర మహాసభల జయప్రదానికి జిల్లా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు నాయకులు బంధు క్రాంతి, మునుకుంట్ల రాజేందర్, నగావతి రాజేందర్, అంతడుపుల సతీష్, గుడాల అనిల్, మేకల మహేందర్, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహల నిర్మూలపై అవగాహన కలిగి ఉండాలి

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ శివరాణి**

**-అంగన్‌వాడీ టీచర్లు, స్థానిక మహిళల భాగస్వామ్యంతో అవగాహన**

కాటారం, నవంబర్ 29, ప్రభాతవార్త




జిల్లా సంక్షేమ అధికారిణీ మల్లీశ్వరి ఆదేశాల మేరకు కాటారం మండలం కాటారం సెక్టార్ మీటింగ్‌లో సూపర్వైజర్ శివరాణి ఆధ్వర్యంలో డిహెచ్‌డబ్ల్యూ, సఖి, సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన, అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ.. బాల్యవివాహాలు, మొబైల్ వాడకం వల్ల కలిగే నష్టాలు, బేటి బచావో బేటి పడావో ఆడపిల్లల యొక్క విద్య, రక్షణ, లింగ నిర్ధారణ చట్టం, 18 సంవత్సరాలలోపు పిల్లలు ఆపద సమయంలో 1098, టోల్ ఫ్రీ నెంబర్లపై 1930, 112 వివరించారు. సఖి కౌన్సిలర్ మాధవి మాట్లాడుతూ..గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, లింగ సమానత్వం, మహిళల సమస్యలు, ఆపద సమయంలో మహిళలు 181 ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శివరాణి, డిహెచ్‌డబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ అనూష, సఖి కౌన్సిలర్ మాధవి, అంగన్వాడీ టీచర్స్, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్

భూపాలపల్లి టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన బట్టు కరుణాకర్ హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..పార్టీ కోసం అనునిత్యం కష్టపడ్డ కరుణాకర్ డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం శుభ సందర్భంగా మాట్లాడినట్లు తెలిపారు.



# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టిన నేత కేసీఆర్

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధనకై తన ప్రాణాలను లెక్కచేయకుండా రాష్ట్రం కోసం తన ప్రాణాలను అడ్డుపెట్టిన మహానేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం దీక్షదివాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారు ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష ్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు ఇది. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం, యావత్ తెలంగాణ ప్రజలని, తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను ఏకం చేసిన దీక్ష అన్నారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివస్ నిలుస్తుంది. 2009 నవంబర్ 29వ తేదీన భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్ గారు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి, స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసింది. దీక్షకు వెళ్లే ముందు తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండ వర్గాల తెలంగాణ ప్రజలను ఏకం చేసింది. సమగ్ర భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కమిటీ బాధ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా కమిటీ బాధ్యులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓంకార్ త్యాగాలను ఆదర్శాలను భవిష్యత్ తరాలకు అందించాలి

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త



ఓంకార్ త్యాగాలను ఆదర్శాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేటలో నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ జనరల్ ఆసుపత్రికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మహనీయులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ పేరును పెట్టాలని కోరుతూ శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చేనెల 5న నర్సంపేటకు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా ఈ ప్రతిపాదనను సీఎంకి వివరించాలని, అదేవిధంగా నర్సంపేటలో 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి కామ్రేడ్ ఓంకార్ గారి స్మృతి వనం ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా నర్సంపేట లోని మినీ స్టేడియంకు ఓంకార్ పేరు పెట్టాలన్నారు. నర్సంపేట మెడికల్ కాలేజీ నిర్మించిన స్థలం ఎంసీపిఐ (యు) భూ పోరాటం ఫలితంగా అనే రక్షి ంచబడిందని అందుకోసం ఎం సిపిఐ (యు) నాయకత్వం జైలుకు కూడా వెళ్ళింది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాపురావ్, వంగాల రాగసుధ, డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి, కల కోట్ల యాదగిరి, ఎండి మా షూక్, జన్ను రమేష్, కర్నె సాంబయ్య, అనుమాల రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-మాజీ ఎంపీపీ కేతిడి**

చెన్నారావుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృధి సాధ్యమని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్ అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఒక్కతాటి పై నిలబడి గెలిపించాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి సమావేశంలో సర్పంచ్ అభ్యర్థులను శాసనసభ్యులు ఖరారు చేస్తారని, అదే విధంగా డిసెంబర్ 5న సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేటకు వస్తున్నారన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియపై ఆర్డిఓ పరిశీలన

దుగ్గొండి, నవంబర్ 29, ప్రభాతవార్త

గ్రామ పంచాయితీ ఎన్నికల నామినేషన్ల పత్రాలను నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల పత్రాల పంపిణిని పరిశీలించారు. మండలంలోని 34 గ్రామాలకు 10 క్లస్టర్స్‌గా ఏర్పాటు చేశారు. మూడు గ్రామాలకు ఒక నామినేషన్ సెంటర్‌గా ఏర్పాటు చేశామన్నారు. 30 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుంది అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ డాక్టర్ వెక్కల అరుంధతి, ఎంపిఓ రాజేశ్వర్ రావు, రిటర్నింగ్ అధికారులు, ఎలుగొండ రామస్వామి, జ్యోతిలక్ష్మి, భద్రమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్ ఫెయిర్‌లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

చెన్నారావుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త



జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో మండలంలోని ఉప్పరపల్లి, జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. కాగా వరంగల్‌లో ఈనెల 28,29,30వ తేదీల్లో జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు ఆధ్వర్యంలో ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థి కళ్లెపు సాత్విక్ రూపొందించిన ప్రాజెక్టు కూల్ ఇండియా టు హెల్ప్ లేబర్ అనే ఈవెంట్ ఎంతగానో ఆకట్టుకొని రాష్ట్రస్థాయికి ఎంపికైంది. అలాగే మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గైడ్ టీచర్ జీ లక్ష్మయ్య ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థి బోడ రాజేందర్ రూపొందించిన పవర్ జనరేటర్ యూజింగ్ మ్యాగ్నెటిక్ రిపాల్సన్ ఫోర్సు అనే ఈవెంట్ ఎంతగానో ఆకట్టుకుంది. ఇద్దరు విద్యార్థులు రూపొందించిన ఈవెంట్స్‌కు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ సరళ, పాఠశాల హెచ్ఎం జయ, ఇన్చార్జి హెచ్ఎం జగన్మోహన్ రెడ్డిలు తెలిపారు. వీరు ఇరువురు విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి, డీఈఓ రంగయ్య నాయుడు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందుకున్నారు. కాగా జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతోపాటు గైడ్ టీచర్లను వారు అభినందించారు.

# అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరువలేం

దుగ్గొండి, నవంబర్ 29, ప్రభాతవార్త



అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుకిన రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో శనివారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ నేత తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోసం ఉద్యమ నేత తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆమరణ దీక్ష చేపట్టిన దినం సందర్భంగా చేశారు. త్యాగ త్యాగనిరతితో దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదను ఆదుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్, ఊరటి మహిపాల్ రెడ్డి, కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, గుండెకారి రంగారావు, ఉమేష్ రెడ్డి, రవి, మహేందర్, రాంబాబు, కొల్లూరి విజయ, మోహన్ రావు, శంకర్, సుధాకర్, కామిశెట్టి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు మరిచిన పార్టీలకు గుణపాఠం చెప్పాలి

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి రమేష్**

చెన్నారావుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త



ఇచ్చిన హామీలను అమలు చేయని పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గురపాటం చెప్పాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం ఎంసిపిఐ(యు) మండల సమావేశం మహమ్మద్ గోర్మియా అధ్యక్షతన పాపయ్యపేట గ్రామంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమేష్ మాట్లాడుతూ పాలక పార్టీలు రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఓటర్లను అంగట్లో సరుకులాగా కొనుగోలు చేసి గెలిచి ప్రజలను నిండా ముంచుతున్నారని ఈ క్రమంలో ప్రజా సమస్యలను విస్మరించి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అలాంటి ప్రలోభ పెట్టే అభ్యర్థుల పట్ల గ్రామీణ ప్రజలు ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, మండల కన్వీనర్ జన్ను రమేష్, కో కన్వీనర్ అబ్బదాసి అశోక్, మండల నాయకులు మొర్రి శ్రీను, రాజిరెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మకంచ విద్యార్థుల ఎంపిక

జనగామ టౌన్, నవంబరు 29 ప్రభాతవార్త :



జనవిజ్ఞాన వేదిక జిల్లా స్థాయిలో జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో జిల్లాకేంద్రంలోని ధర్మకంచ జడ్పీహైస్కూల్ నిలిచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఎం.సంయుక్త, ఎం.మల్లికార్జున్, వి.ఆక్షిత లతో కూడిన టీం ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపట్ల పాఠశాల విద్యార్థులను, గైడ్ టీచర్స్‌గా వ్యవహరించిన చంద్రశేఖర్‌రావు, చంద్రకళ లను పాఠశాల హెడ్ మాస్టర్ కనకయ్య, ఎపీసీ చైర్మెన్ యాస్మిన్ బీ, ఉపాధ్యాయులు భూపతి, శ్రీనివాస్, అనిత, కరుణ, శేషుకుమార్, లింగం, రత్నాకర్, ఉపేందర్‌రెడ్డి, ఆంజనేయులు, నిర్మల, ఉమాదేవి, లలిత, తహెరా మసూద్, మహేందర్, ఉమాదేవి తదితరులు అభినందించారు.

# మేడారంలో మెరుగైన వైద్య సేవలకు వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళికలు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త**

ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర 2026 కు జాతరకు వచ్చే భక్తజనులకు మెరుగైన వైద్య సేవలు నిమిత్తము ,ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు భద్రాది కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీనీ మరియు ఉచిత వైద్య శిబిరాల ముందస్తు ప్రణాళికల ఏర్పాటుకు జరిగిన సమీక్ష సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ , ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ... సమ్మక్క సారమ్మ జాతరకు వచ్చే భక్త మహా జనులకు మెరుగైన వైద్య సేవల నిమిత్తము జాతరలో పనిచేసే వైద్య ఆరోగ్య సిబ్బంది ఒత్తిడికి లోను కాకుండా డ్యూటీని ఓన్ చేసుకోవాలని సేవలు అందించి నప్పుడే, మెరుగైన వైద్య సేవలు అందించ వచ్చునని, ఈ జాతరలో మెరుగైన వైద్య సేవలకు కొరకు నిపుణులైన డాక్టర్లను ఎంజీఎం వరంగల్ , భూపాలపల్లి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ములుగు జనరల్ హాస్పిటల్ నుండి డిప్యూట్ చేసు కుంటున్నామని , డిసెంబర్ 25వ తేదీ నుండి వచ్చే ఫిబ్రవరి 10వ తేదీ వరకు మేడారానికి వచ్చే భక్తులకు వైద్య సేవలు పరంగా ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని,డిసెంబర్ 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు రోజుకు మూడు



క్యాంపులు, జనవరి ఒకటవ తేదీ నుండి 18 తేదీ వరకు రోజుకు 10 ఉచిత వైద్య శిబిరాలను 19వ తేదీ నుండి నుండి 27 తేదీ వరకు రోజుకు 20 ఉచిత వైద్య శిబిరాలను 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు రోజుకు 72 క్యాంపులు చొప్పున ఫిబ్రవరి 1వ తేదీ నుండి పదవ తేదీ వరకు జాతర తదనంతర క్యాంపులను నిర్వ హిస్తున్నామని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరాలలో 340 రకాల మందులను,సర్జికల్ పరికరాలను సమకూర్చుకుంటున్నామని,108 అంబులెన్స్ లు 19, 40 బైక్ అంబులెన్స్లను ఉపయోగించుకుంటున్నామని, ఫస్ట్ రిఫెరల్ సర్వీసుల కొరకై తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సెకండ్ రిఫరల్ సేవలకై జి. జి. హెచ్ ఏటూరు నాగారం మరియు ములుగును, టీరిషరి వైద్య సేవలకు ఎంజీఎం వరంగల్ ను ఉపయోగించు కుంటున్నామని తెలిపారు. నిపుణులైన వైద్యులు, వైద్యాధికారులు, ప్యారా మెడికల్ సిబ్బంది రాపిడ్ రెస్పాన్స్ టీములు మరియు సపోర్టింగ్ సిబ్బందిని జాతరకు డిప్యూటీ కొరకై ముందస్తుగానే సంబంధిత శాఖల ఉన్నత అధికారులకు లెటర్లను పంపిస్తున్నామని, జాతరలో ఉత్తమ సేవలు అందించ డానికి డిప్యూటీ సిబ్బందికి సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జూమ్ మీటింగ్లు నిర్వహించాలని ఉమ్మడి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేస్తారని తెలిపారు. ఇంటర్ డిపార్ట్మెంటల్ సమన్వయము ఔషధాల నిల్వలు వ్యాధి పర్యవేక్షణ వ్యవస్థను బలవపితం పై కూడా దృష్టిని పెట్టాలని శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ అప్పయ్య డాక్టర్ సాంబశివరావు డాక్టర్ మధుసూదన్ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ రవి రాథోడ్ డాక్టర్ ప్రసాద్ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ విపిన్ కుమార్ డాక్టర్ క్రాంతి కుమార్ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ ఏమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు ప్రసాద్ వెంకటపతి రాజు మానిటరింగ్సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి సురేష్ బాబు భూపాల్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బిఎస్కె డాక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గ్రామ పంచా యతీ ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారు లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించా లన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సి న విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ప్రతి మండలం లోని గ్రామ పంచాయతీ లను క్లస్టర్లను ఏర్పాటు చేసి ఒక రిటర్నింగ్ అధికారినీ, సహాయ రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల కరదీపికలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దాని కనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టి పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్ ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైన్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛాయుతంగా,పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఎన్నికల్లో నామినేషన్ సమయంలో బెదిరింపులు, దౌర్జన్యం, లంచాలు, సర్పంచ్,వార్డు పదవులకు ఏక గ్రీవాలకు వేలం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని చెప్పారు.ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 171ఎ ప్రకారం ఎన్నికలలో అక్రమ ప్రవర్తనలు, సెక్షన్ 171బి ప్రకారం లంచగొండితనం, సెక్షన్ 171సి ప్రకారం ఓటర్లపై అనుచిత ప్రభావం లేదా బెదిరింపులు ఎన్నికల నేరాలుగా పరిగణించ బడతాయని తెలిపారు. వీటికి సెక్షన్ 171ఇ మరియు 171 ఆఫ్ ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు, అలాగే అనైతిక చర్యలకు పాల్పడిన వారు ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారని తెలిపారు. పదవులను వేలం వేయడం, లంచగొండితనం, అనుచిత ప్రభావం వంటి ఎవరైనా నామినేషన్ లేదా ఉపసంహరణ సమయంలో అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులు చేసినా, డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు గురిచేసిన లేదా పదవులను వేలం వేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. అలాగే సంబంధిత ఎన్నికల అధికారులు ఇలాంటి చర్యలపై నిఘా ఉంచాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదే శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు భయపడకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా విని యోగించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# పౌర హక్కుల సమావేశం



**ప్రభాతవార్త వాజేడు** మండల పరిధిలోని అయ్యవారిపేట ఎస్సీ కాలనీలో పౌర హక్కుల గురించి గ్రామస్థులతో తహశీల్దార్ శ్రీనివాస్ పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ లు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని తనం పాటించడం తగదని, ఎవరైనా కులం పేరుతో దుషిస్తే జైలు శిక్ష, జరినామా రెండు విధించ బడతాయని, యువత మత్తు పదార్ధాలు,గంజాయి, గుడుంబా వంటి చెడు అలవాట్లకు దూరం గా ఉండి మంచి అలవాట్లు కలిగి ఉండి గ్రామ అభివృద్ధి కి సహాయం సహకరించాలని కోరినారు, అలాగే కాలనీలో ని పలు సమస్యలు అయినా మిషన్ భగీరథ పైప్ లైన్ వేయుట, మంచి నీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మాణం, విధి దీపాల ఏర్పాటు వంటివి కాలనీ వాసులు ప్రస్తావించినారు, త్వరలో సమస్యలు పరిష్కరిస్తాము అని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో గిర్దావర్ కుమారస్వామి, జిపిఓ సారయ్య, కారోబార్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# దీక్షా దివాస్



**ప్రభాతవార్త వాజేడు** మండల పరిధిలోని తగలపెల్లి గ్రామంలో దీక్ష దివాస్ సందర్భంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 సంవత్సరాల క్రితం తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజు ను బిఆర్ఎస్ దీక్షా దివాస్ పేరుతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తుందని కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష ద్వారానే తెలంగాణ సిద్ధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్ కుమార్,సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, పాయం శంకర్ దయాల్, కోటేశ్వరరావు, రాంబాబు,మాణికుమార్,నాగేశ్వరావు, సుబ్బయ్య, దమయంతి, రామలక్ష్మి, మల్లయ్య, చందు,కన్నయ్య, ప్రసాద్, బీమయ్య, మధు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజున నామినేషన్ల పర్వం

**మండలంలో మొత్తం 43 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 29:** మండల కేంద్రంలో చివరి రోజు నామినేషన్ల పర్వం సందడిగా కొనసాగింది. మండలంలో మొత్తం 43 మంది సర్పంచ్ అభ్యర్థులు, నామినేషన్లు దాఖలు చేసినట్లు అధి కారులు వెల్లడించారు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సర్పంచ్ అభ్యర్థులుఏటూర్ నాగారం గ్రామ పంచాయతీకి 7, రొయ్యూరు 4,, చిన్న బోయినపల్లి 3, చల్పాక 6, అల్లం వారి ఘన్పూర్ 3, రామన్న గూడెం 2, శంకరాజు పల్లి 4, ముళ్లకట్ట 2, కొండాయి 4, షా పెల్లి 5, శివ పూర్ 3 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు.



# నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం జాగ్రత్త వహించాలి

**అభ్యర్థి వెంట ఇద్దరు బలపరిచే వ్యక్తులు మాత్రమే రావాలి**

**తహసీల్దార్ గిరిబాబు, ఎస్ఐ రాజు, ఎంపీడీవో మూడు రాజు**

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తహసీల్దార్ గిరిబాబు, ఎస్ఐ చల్ల రాజు, ఎంపీడీవో మూడు రాజు లు సూచించారు. నామినేషన్ దాఖలు పై వెంకటాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో శనివారం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... మండల పరిధిలోని ఒక క్లస్టర్ కు నాలుగు గ్రామాలుగా విభజించి మొత్తం ఆరు క్లస్టర్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి క్లస్టర్ లో ఎన్నికల అధికారులు అందుబాటులో ఉంటారని నామినేషన్ వేసే అభ్యర్థులు క్లస్టర్ గ్రామాలలో దాఖలు చేయాలని తెలిపారు. నామినేషన్‌తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలని ,ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే, అతను/ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు దాఖలు చేయాలని పేర్కొన్నారు. డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కానీ, నోటరీ కానీ అవసరం లేదని తెలిపారు. అన్ని నిలువు వరుసలను పూరించాలి. ఏ కాలమ్‌ను ఖాళీగా ఉంచకూడదన్నారు. ఏదైనా వస్తువుకు సంబంధించి అందించడానికి సమాచారం లేకుంటే,



సందర్భానుసారంగా నిల్ లేదా వర్తించదు అని పేర్కొనాలన్నారు. పోస్టల్, బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థి నూతన బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలన్నారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుందని సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పకుండా పాటించాలని అన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

## పార్టీ బలపరిచిన అభ్యర్థుల గేలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ పోరిక గోవిందు నాయక్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలందరూ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. మండలం లోని రామంజపూర్, వెల్తుర్లపల్లి, పాపయ్యపల్లి, గ్రామలలో గ్రామ పార్టీ అధ్యక్షతన జరిగిన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ తో పాటు అన్ని వార్డు ల సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అంతేకాకుండా పార్టీ అభ్యర్థుల గెలుపుకు కోసం పనిచేసిన వారందరినీ గుర్తించి రాబోయే రోజుల్లో పార్టీ అందరినీ కంటికి రెప్పవలె కాపాడుకుంటూ అన్ని విధాల ఆదుకొని ఆదరించుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పిన్నింటి రవీందర్ రెడ్డి, కోరే రాజబాబు, ఇజ్జిగిరి గోపాల్, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మునిగంటి నరేంద్ర చారి, పెండల జితేందర్, మారేపల్లి భద్రయ్య, నిమ్మల రంజిత్, రౌతు విజేందర్ రెడ్డి, అలిమియా, నరికే రాజ్ కుమార్, రవి, సారంగపాణి, శంకర్, ఎండి మున్ను, జాన పట్ల సంపత్ రాజ నరసయ్య, కార్తీక్, ఓదెలు, నితిన్, సుమన్, రమేష్, సురేష్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తెలంగాణా ఉద్యమకారులకు సన్మానం

**మంగపేట నవంబర్ 29, ప్రభాతవార్త,**



తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ కోసం పోరాటం చేసిన వారిని గుర్తుంచుకొని వారికీ బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారికీ సన్మానించారు. అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం కేసీఆర్ నేటి రోజు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం తాను సచ్చైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తానని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని తన చావును సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించటం కోసం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడం కోసం నీళ్లు నిధులు నియామకల కోసం తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడం కోసం ఆంధ్ర వలస వాదులపై అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విరామం ఎరగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా యోధుడుగా పేరు పొందారు నేటి తెలంగాణ సాధించిన నేటి తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపి చెరువులను కూడా సస్యశ్యామలం చేసి పంటలకు అందించిన అపర భగీరథుడుగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారు. నాడు తెలంగాణ కోసం కేసీఆర్ గారి స్ఫూర్తితో ములుగు జిల్లావ్యాప్తంగా అనేకమంది కెసిఆర్ పిలుపుతో ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొని అనేక కార్యక్రమాలను చేసి లాటి చార్జీలకు కేసులు అయినా కూడా భయపడకుండా ఉద్యమంలో పోరాట స్ఫూర్తితో పాల్గొన్న ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులందరినీ శాలువాతో సన్మానించి వారికి నేనున్నానని ధైర్యాన్ని చెప్పారు. ఈకార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు చెందిన తాటి కృష్ణయ్య, కోనేరు నాగేష్ ఎండి వలీ బాబా ఉద్యమకారులు మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ఉద్యమకారులు ఈదునూరి రవీందర్, పప్పోజు సత్యనారాయణ చారి, తదితర ఉద్యమ నాయకులకు ఉద్యమ కారులకు, నాయకులకు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణుల కోలాహలం నడుమ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీలత నామినేషన్

**అభివృద్ధికి పాటుపడే వారికే పట్టం కట్టండి**


**కాంగ్రెస్ ద్వారానే గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ నాయకులు**

**ప్రభాతవార్త ఏటూరు నాగారం నవంబర్ 29:** కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోలాహలం నడుమ మండల కేంద్రంలోని ఒడ వాడ నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు ఊరేగింపుగా బయలుదేరి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ ర్స వడ్లవెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలుఅభివృద్ధి చెందుతాయని, అభివృద్ధికి పాటు పడే వారికే ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. గుడ్ల శ్రీలత దేవేందర్ నిత్యం ప్రజలతో కలిసి కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ మంత్రి సీతక్క ఆశీస్సులతో గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ములుగు జిల్లాకు నియోజకవర్గాని, కిమంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించి జిల్లాను అభివృద్ధి పథంలో న నడిపిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలే ఏటూరు నాగారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటాయని దీమా వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి ఏటూరు నాగారం మండల కేంద్రంలో 85 లక్షలతో చాపల మార్కెట్ నుండి వై జంక్షన్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారని, 5 కోట్ల రూపాయల నిధులతోబస్ డిపోపనులు ప్రారంభ మయ్యాయి అని, 6.80 ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతోసిసి రోడ్లు, మండలంలో తొలి విడత 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, 8 కోట్ల ఎస్టి సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్లు, 2.50 లక్షల నిధులతో ఒడ గుడెం వరకు సిసి రోడ్ మంజూరు చేశారని, మండలంలో 1600 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, 16.50 లక్షల నిధులతో జంపన్న వాగుపై దొడ్ల కొండాయి బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని , మండల కేంద్రంలో కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ భవన సముదాయానికి శంకుస్థాపన చేశారని, ఇటీవలే నూతనంగా సిసి రోడ్లు డ్రైనేజీలకు 8 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు ఎటూర్ నాగారం మేజర్ గ్రామ పంచాయతీ గ్రామ అభివృద్ధి చెందాలంటే సీతక్క ఆశీస్సులతో గుడ్ల శ్రీలత దేవేందర్ ద్వారానే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు మండలంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ ను భారీమెజార్టీ తో గెలిపించి మంత్రి సీతక్కకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం ,జిల్లా నాయకులు ముక్కెర లాలయ్య మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ ఖాన్, ఖలీల్ ఖాన్, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ మదు గురి ప్రసాద్, వావిలాల చిన్న ఎల్లయ్య ,వావిలాల నరసింహారావు, సర్వ అచ్యుత్ కుమార్, గోపాల్ ,సరికొప్పుల శ్రీనివాస్, కట్కూరి రాధిక, గీ కు రూభాగ్య ,ఝాన్సీ రాణి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మల్లూరు ఆలయంలో నృసింహస్వామిని దర్శించుకున్న భక్తులు.

**మంగపేట నవంబర్29, ప్రభాతవార్త.**



మంగపేట మండలంలో ని పవిత్ర పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం భక్తులు దర్శించుకున్నారు. సెలవు రోజు కావడంతో ఆలయంలో భక్తుల సందడి. మంగపేట నవంబర్ మంగపేట మండలంలోని పవిత్ర పుణ్యకేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం లో శనివారం సెలవు రోజు కావటం, మల్లూరు ఆలయానికి భక్తుల పోటెత్తారు. హేమాచల క్షేత్రం భక్తులతో కిటకిట లాడింది. ప్రతీ శనివారం, ఆదివారం స్వామి వారికి తైలాభిషేకం పూజారులు నిర్వహిస్తారు. స్వామి వారిని అలంకరించి భక్తులకు దర్శనమిస్తారు. భక్తులకు స్వామి వారి చరిత్ర భక్తులకు పూజారులు వివరించారు. ప్రభుత్వం మల్లూరు ఆలయానికి భారీగా నిధులు కేటాయించడంతో ఆలయం అభివృద్ధి జరిగే అవకాశం ఉంది. పూజారులు ముక్కముల రాజశేఖర్ శర్మ, ఈశ్వరచంద్ శర్మ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్

**కసీఆర్ పోరాటం వలనే తెలంగాణ వచ్చింది**

**నవంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఉద్యమ నేత కేసీఆర్ 2009 ఆమరణ దీక్షను పురస్కరించుకొని, హనుమకొండ లోని నక్కలగుట్ట వద్ద ఉన్న కాళోజీ విగ్రహం వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని శనివారం రోజున శాసన మండల ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ ృకాంతారావు ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ లు నిర్వహించారు. మొదట తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. తెలంగాణ అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళులు తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. అనంతరం కాళోజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ...తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష ్యం 14 ఏండ్లు అకుంఠిత దీక్ష ఉద్యమాన్ని నడిపిన నాయకుడు కేసీఆర్ అని రాజ్యసభ



మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ ృకాంత రావు అన్నారు. కేసీఆర్ ఉద్యమ ప్రస్థానంలో 2001 నుంచి నేటి వరకు కొనసాగాను.కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు తెలంగాణ ప్రజలందరు రోడ్ల పైకి వచ్చారు,బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో గులాబీ శ్రేణులు తెలంగాణ ప్రజల పక్షాన రానున్న రోజుల్లో పోరాడుతాం అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, వొడితల సతీష్ బాబు, మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, లింగంపెల్లి కిషన్ రెడ్డి, మర్రి యాదవ రెడ్డి, ఎల్లావుల లలితా యాదవ్, గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు సోదా కిరణ్, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ రావు, బోయినపల్లి రంజిత్ రావు, ఇమ్మడి లోహితా రాజు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్ష్మీ ృనారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు జనార్దన్ గౌడ్, రవీందర్ రావు, నాయీమొద్దీన్, పులి రజినీకాంత్, రజినీకుమార్, హరి రమాదేవి, దూలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి

**నవంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:దివ్యాంగులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలను హనుమకొండ జిల్లా మహిళలు పిల్లలు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, .దివ్యాంగులను కాపాడుకోనే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, ఆ దిశలో కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ కె అనితా రెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్హెచ్వో డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ గీత, హనుమకొండ సిడిపివో ఎం విశ్వజ, బాలల పరిరక్షణ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్,



ఎఫ్ఆర్వో రవి కృష్ణ, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది సుమలత, రజిత, శ్వేత,తేజశ్రీ, రాజేష్,అరుణ, కళ్యాణి, రాజ్యలక్ష్మి ్మ,మానస, దివ్యాంగుల సంఘ ప్రతినిధులు బిల్ల మహేందర్, గాడిపల్లి ప్రశాంత్, ,టిటిడి ఆశ్రమ పాఠశాల, బన్ను,లిటిల్ ఫ్లవర్, మల్లికాంబ మనోవికాస కేంద్రం, ప్రభుత్వ దివ్యాంగ బాలుర బాలికల వసతి గృహ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు.

**...యువత రాజకీయాల్లో రాణించాలి..**

**కుమ్మరి శ్రీనాథ్ సర్పంచ్ అభ్యర్థి చింతలపల్లి**

**నవంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కుమ్మరి శ్రీనాథ్ చింతలపల్లి గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుమ్మరి శ్రీనాథ్ మాట్లాడుతూఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాకతీయ యూనివర్సిటీ వేదికగా విద్యార్థి ఉద్యమాల్లో కీలకంగా పనిచేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ, నిరుద్యోగుల పక్షాన ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ నా వంతు పాత్ర పోషించడం జరుగుతుంది అని అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులను చదువుకు దూరం చేసి, మోసం చేసిన ఘనత టీఆర్ఎస్,



కాంగ్రెస్ ప్రభుత్వాలది. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న రాజకీయ పార్టీలను తరిమికొట్టాలంటే యువత రాజకీయాల్లో రాణించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. చింతపల్లి గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ గా ఆదరించి ఆశీర్వదిస్తే కుల మత వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతాను అని అన్నారు.

# రెండో విడత నామినేషన్లకు ఏర్పాట్లను పూర్తి చేయండి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ బ్యూరో 29 నవంబర్.**

. ఐదు మండలాల ఎంపీడీవోలు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం నుండి మొదలవుతుందని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు, అధికారులు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ నుండి రెండో విడతలో నామినేషన్లు ఈ నెల 30 నుండి డిసెంబర్ 2 తేదీ వరకు స్వీకరించనున్న ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వరకాల మండలాల ఎంపీడీవోలు, నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండో విడత నామినేషన్ల ప్రక్రియ నేటి (ఆదివారం) నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎంపీడీవోల వద్ద నుండి నామినేషన్ల సామగ్రిని రిటర్నింగ్ అధికారులు వెంటనే తీసుకోవాలన్నారు. నామినేషన్ల సామగ్రి ని తనిఖీ చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు.కాగా రెండవ విడతలో ఆదివారం నుండి నామినేషన్ల స్వీకరణ జరిగే ధర్మసాగర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు, 186 వార్డులు, 186 పోలింగ్ కేంద్రాలు, హసన్ పర్తి మండలంలో 15 గ్రామ పంచాయతీలు, 138 వార్డు స్థానాలు, 138 పోలింగ్ కేంద్రాలు, ఐనవోలు మండలంలో 17 గ్రామపంచాయతీలు, 170 వార్డులు, 170 పోలింగ్ కేంద్రాలు, వేలేరు మండలంలో 12 గ్రామ పంచాయతీలు, 106 వార్డులు, 106 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అదేవిధంగా పరకాల మండలంలో 10 గ్రామపంచాయతీలు, 94 వార్డులు, 94 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో విద్యుత్తు సౌకర్యం ఉండాలని, కార్యాలయంలో పరిశుభ్రత బాగుండేలా చూసుకోవాలన్నారు. హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ చేయడంలో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఎంసీసీ నిబంధనలు పాటించాలని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలు చేయాలన్నారు. ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.




## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని



**నవంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సీఎం సహాయ నిధి క్రింద ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపశమనంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయంలో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500 చెక్కులను అందజేశారు. చికిత్స ఖర్చులు, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఆర్థిక భారాలు వంటి కారణాలతో దరఖాస్తు చేసిన వారికి ప్రభుత్వం ఈ సహాయాన్ని మంజూరు చేసిందని, లబ్ధిదారుల ప్రతి ఫైల్ను వ్యక్తిగతంగా పరిశీలించి, త్వరితగతిన మంజూరు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం అండగా నిలబడటమే ముఖ్యమని చెప్పారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, గృహ భద్రత వంటి అంశాల్లో చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదని అన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపుతున్నామని, అవసరమైన వారందరికీ ఈ నిధి సకాలంలో చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## కాజీపేట్ రైల్వే యూనిట్ పరిశీలించిన కిషన్ రెడ్డి

**...హన్మకొండ బ్యూరో.నవంబర్ 29**



.కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పరిశీలించారు.కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ను నేడు, నవంబర్ 29, 2025న కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ; దక్షి ణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ బిజయ్ కుమార్ రత్; సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్; ఆర్విఎన్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ పి.వి. సాయిప్రసాద్; దక్షి ణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ ఎ. శ్రీధర్ మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. రైల్వే తయారీ యూనిట్లో జరుగుతున్న నిర్మాణ పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. పనుల పురోగతిని ఆయన సమీక్షి ంచారు మరియు నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను పరిశీలించారు.

## అదృశ్యమైన బాలుడినీ అప్పగింత

నవంబర్29(ప్రభాతవార్త)కాజీపేట్ మండల్ మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బట్టుపల్లి గ్రామంలో ప్రముఖ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న కీసరి.శివరాం రెడ్డి అను బాలుడు రెండు రోజుల కింద కన్పించకుండా పోయిన విషయంలో మడికొండ పోలీస్ వారు బాలుడిని చాకచక్యంగా పట్టుకుని తిరిగి అతనితండ్రి,రవీందర్ రెడ్డికి అప్పగించారు. బాలుడు కాలేజ్ నుండి వెళ్ళుటకు కారణం అతనికి హాస్టల్లో ఉంటూ ఒంటరిగా ఉంటున్నానని భావించి వెళ్ళాడు.ఈ సందర్భంగా మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల. కిషన్ మాట్లాడుతూ చదువుకునే పిల్లలు తమ యొక్క తల్లిదండ్రుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని చదువును కొనసాగించాలని ఏదైనా సమస్య వస్తేతల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు చెప్పి సమస్యను పరిష్కరించుకోవాలి కానీబయపడిపారిపోతే ఇబ్బందులు ఎదురు అవుతాయని సమస్యలు పరిష్కరించుకుని జీవితంలో ముందుకు

# దీక్షా దివాస్ దినోత్సవం తెలంగాణ ఆత్మ గౌరవానికి చిహ్నం

### కేసీఆర్ ఆమరణ నిరహార దీక్ష ఫలితమే తెలంగాణ రాష్ట్రం
### దీక్షా దివాస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్ సిటి నవంబర్29 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమం లో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరహార దీక్ష ఉద్యమకారుల కు మరింత ఉత్తేజం నింపిదని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు.శనివారం పోచమ్మ మైదాన్ లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు.దీక్ష దివాస్ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో కేసీఆర్ దీక్ష ప్రధాన మలుపు తిప్పిందన్నారు.2009లో కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష తెలంగాణ ప్రజల్లో కొత్త జ్వాల రేపిందని,ఆ దీక్షే రాష్ట్ర సాధనకు నిజమైన పునాది వేసిందని తెలిపారు.ప్రజల ఉద్యమ శక్తి తెలంగాణ నలుమూలల ప్రజలు ఒకే గొంతుతో కేసీఆర్‌కు అండగా నిలవడం చరిత్రలో నిలిచిపోయే సంఘటన అని పేర్కొన్నారు.దెబ్బకు కేంద్రం వెనక్కి తగ్గి కేసీఆర్ దీక్షతో తట్టుకోలేక కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని అంగీకరించిన చారిత్రాత్మక క్షణం డిసెంబర్ 9 ప్రకటన అని నరేందర్ అన్నారు. తరువాతి తెలంగాణ ప్రజల,విద్యార్థుల పోరాటం ఫలితం – తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న తెలంగాణ సాధ్యమైందని తెలిపారు.అందుకే దీక్షా దివాస్ దినోత్సవం తెలంగాణ ఆత్మ గౌరవానికి చిహ్నం అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు పరిధిలోని కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, మహిళలు యువకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

## తిమ్మాపూర్ హావేలిలో దీక్షా దివాస్ కార్యక్రమం

వరంగల్ సిటి నవంబర్29 ప్రభాతవార్త



తిమ్మాపూర్ హావేలి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమకారులు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో దిక్షా దివాస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగానికి తెలంగాణ సిద్ధించిందని అన్నారు.కేసిఆర్ తలపెట్టిన ఆమరణ నిరహార దీక్ష ఫలితంగా దీక్ష దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టమని గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో ఎక్స్ వైస్ ఎంపీపీ మోహన్ పోలేపల్లి రామ్మూర్తి, ఉద్యమకారులు భూంపెల్లి జయశంకర్,యాదాల జగపతి,కలకోట్ల క్రాంతి, తెలు రాకేష్,వంగపురి సదానందం,జోరిక సదానందం,ఉసిల్ల కిరణ్, వడ్డేపల్లి వంశీ,మేకల సూరన్న,రమేష్,బుస వెంకన్న,నరసన్న, హనుమాన్ రెడ్డి,గోవర్ధన్ వీరస్వామి,వస్కుల ప్రసాద్, రామిండ్ల నాగరాజు,మేకల సాగర్,యాదాల ప్రభాకర్, వర్కుటి రాకేష్,కంకణాల సురేష్ ,ముదుసు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆత్మను మేలుకొలిపిన వ్యక్తి అందెశ్రీ

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 29 ప్రభాతవార్త :



తెలంగాణ ఆత్మను మేల్కొలిపిన వ్యక్తి అందెశ్రీ" అని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం విశ్వవిద్యాలయం సెనేట్ హాల్‌లో, కే యూ విశ్రాంత అధ్యాపకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆచార్య అజ్మీరా సీతారాంనాయక్ అధ్యక్షతన, తెలంగాణ సాహిత్య సమరయోధుడు, రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ యాది" లో నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు,బోధన బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు అతిథులను ఉద్దేశించి మాట్లాడుతూ అందెశ్రీ మాట, పాట ప్రకృతికి అత్యంత దగ్గరగా ఉంటాయని అన్నారు. తన కవిత్వం ద్వారా తెలంగాణ ఆత్మను మేల్కొలిపిన మహనీయుడు అందెశ్రీ అని ఆయన రచనలు ఎల్లప్పుడూ సజీవంగా నిలిచిపోతాయని ప్రశంసించారు. విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే. వెంకటనారాయణ, ఆచార్య బి. సురేష్ లాల్, డా.వి.ఎస్.రెడ్డి, డా.ఎం. లింగయ్య, డా. చిర్రా రాజు, డా.చారి, డా. ముచ్చెర్ల పృథ్వీ రాజు, పొట్లపల్లి శ్రీనివాస్, జయరాజ్‌తో పాటు అందెశ్రీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సభ ప్రారంభంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమా లలు వేసి, ఒక నిమిషం మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు.

## అర్థశాస్త్ర విభాగంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 29 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో విభాగాధిపతి పాలకమండలి సభ్యులు ఆచార్య సురేష్‌లాల్ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం శ్రమదానం ద్వారా విభాగం ముందు చెట్లను చెత్తను తొలగించి క్లీనర్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య సురేష్ లాల్ మాట్లాడుతూ విద్యార్థులకు శ్రమ విలువతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యంగా ఉంటే విద్య ను ఇష్టంగా నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగపు అధ్యాపకులు డాక్టర్ ఎస్.విద్యాసాగర్, డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, బోధనేతర సిబ్బంది కొమరమ్మ, గోపి, విజయ్‌తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఓయూలో విద్యార్థుల వయోపరిమితిపై ఆంక్షలు అప్రజాస్వామికం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 29 ప్రభాతవార్త :




ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థుల వయోపరిమితి పై ఆంక్షలు విధించి అమలు చేసే ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల ఆలోచనలు అప్రజాస్వామికమని, రాజ్యాంగ విరుద్ధమని, విద్యార్థుల చదువుకునే హక్కును కాలరాయడమేనని, తక్షణమే విశ్వవిద్యాలయాల అధికారులు ఇలాంటి ఆలోచనలను వెనక్కి తీసుకోవాలని కేయూ అధ్యక్ష, కార్యదర్శులు బి.బాలకృష్ణ, వి.కావ్య డిమాండ్ చేశారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.బాలకృష్ణ, వి. కావ్య మాట్లాడుతూ దళిత, గిరిజన బడుగు, బలహీన వర్గాలు ఇప్పటికే సమాజంలో ఎన్నో రకాల ఆర్థికపరమైన ఆవంతరాలను, అడ్డంకులను అధిగమించి ఉన్నత విద్యలో ముందుకు సాగుతున్న ప్రస్తుత తరుణంలో ఓ.యు.పాలక మండలి అధికారులు, రిజిస్ట్రార్ లు వయోపరిమితిని 28 ఏళ్ల వరకే కుదించి, హాస్టల్ వసతిని నిరాకరించడం ద్వారా విద్యార్థులను చదువుకు దూరం చేయాలనే ఆలోచనలు చేస్తున్నాయి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి.అజయ్, బి.గణేష్ , సాధన, నాగరాజు, అనిల్, రాజ్ కుమార్, రాజు, రాహుల్ పాల్గొన్నారు.

## చరిత్రను తిరగరాసిన రోజు దీక్షా దివస్

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 29 ప్రభాతవార్త :



60ఏండ్ల తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ఒడిదుడుకులను తట్టుకుని ఆంధ్రా పెత్తందారి పాలకులను ఎదిరించి, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ తల్లికి 2009, నవంబర్ 29న తన ఆమరణ నిరాహారదీక్షతో విముక్తి కల్పించిన ధీశాలి కేసిఆర్ అని డా. వాసుదేవరెడ్డి అన్నారు. కేయూ లోని ఎస్‌డిఎల్‌సిఈ ప్రాంగణంలో కెయు బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీక్షా ప్రారంభక అతిథులుగా ప్రొఫెసర్ దినేష్ కుమార్ హాజరై తన ప్రసంగంతో దీక్షను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డా. కేతిరెడ్డి వాసుదేవరెడ్డి హాజరై నాటి ఉద్యమ స్మృతులను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య దినేష్‌కుమార్, జెట్టి రాజేందర్, మాచర్ల శరత్ చంద్ర, ఎస్.సూర్యకిరణ్, డా. ఆరూరిరంజిత్, రాకేష్ యాదవ్, పోచంపల్లి రఘుపతి, కే. తిరుపతి, గొల్లపల్లి వీరస్వామి, కే. ప్రశాంత్, పి. విజయ్ కుమార్, పి.అనిల్, ఆర్. రాజేష్, పృథ్వి, పవన్, స్నేహిత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వరంగల్ సిటీ నవంబర్ 29 ప్రభాతవార్త



ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం జిడబ్ల్యూ ఎంసీ ఆఫీస్ కార్యాలయం ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్ 150 ఐక్యత పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, కార్పొరేటర్ విజయలక్ష్మి ౹, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కెంఆర్యుహెచ్ఎస్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ, ఎమ్ హెచ్ ఓ రాజేష్ టిఎంపి రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నంతరం వక్తలు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్‌భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. అలాగే డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దడానికి భారత ప్రభుత్వం చేపట్టిన నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞను యువతకు చేయించారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఎమ్మెస్ ఓ రాజేష్ టిఎంపి రమేష్ కమ్యూనిటీ ఆర్గనైజర్ ఆర్ పి ఎస్ ఎస్ సి మెంబర్స్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ ఈసం నారాయణ ఎన్ఎస్ఎస్ కేయూ కోఆర్డినేటర్ అనిల్ డివైస్ ఓ కార్పొరేటర్ విజయలక్ష్మి ౹, వరంగల్ జిల్లా, బెటాలియన్ క్యాడేట్స్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**- అదనపు కలెక్టర్, డీఈవో పింకేష్‌కుమార్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విద్యార్థులు తరగతి గదులలో బోధిస్తున్నటువంటి విజ్ఞాన శాస్త్రాన్ని అలవర్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్, డీఈఓ పింకేష్‌కుమార్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని సాన్‌మారియా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమం డీఎల్పీసీ, డీఎల్‌బీవీపీ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, డీఈవో పింకేష్‌కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, వారి తరగతి గదులలో




బోధిస్తున్నటువంటి విజ్ఞాన శాస్త్రాన్ని వంట పట్టించుకొని బయటి ప్రపంచాన్ని ఆ దృక్పథంతో గమనించి, వారు నేర్చుకున్న శాస్త్రీయ అంశాలను నిజ జీవితానికి అన్వయించుకొని, వినూత్నంగా ఆలోచించి కొత్త కొత్త ఆవిష్కరణలకు బీజం వెయ్యాలని సూచించారు. ఈసారి విజేతలుగా నిలువని విద్యార్థులందరూ వచ్చే సంవత్సరం ఇదే కార్యక్రమానికి మరింత మెరుగుగా ప్రాజెక్టు తీసుకొని రావాలని, వచ్చేసారి విజేతలుగా నిలవాలన్నారు. విజేతలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశంలో మొత్తం 40మంది విజేతలకు సర్టిఫికెట్స్, శీల్డులు అందించారు. ఇందులో సైన్స్ ఫెయిర్ 7సబ్ థీమ్స్ లో జూనియర్, సీనియర్ విభాగాల్లో మొదటి, రెండో బహుమతి, ఇన్స్పైర్‌లో 8రాష్ట్ర స్థాయి ఎంపికలు, సెమినార్ విభాగంలో మొదటి, రెండెవ టీఎల్ఎం తయారీలో మొదటి, రెండవ బహుమతులు ఉన్నాయి. పాల్గొన్న అందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందచేశారు.

## సైన్స్‌ఫెయిర్ జిల్లాస్థాయి స్థానం సాధించిన విద్యార్థి

**తరిగొప్పుల, నవంబరు 29 ప్రభాతవార్త :**

జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ అబ్దుల్ నాగారం ఉన్నత పాఠశాల నుండి చింతల జస్వంత్ అనే విద్యార్థి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచాడు. అతను తయారు చేసిన ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సర్ అనే ఎగ్జిబిట్ కి గుర్తింపు లభించింది. ఇందుకుగాను డిప్యూటీ కలెక్టర్ పింకేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నాడు. విద్యార్థిని గైడ్ చేసిన పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు లిల్లీ ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ అబ్దుల్ నాగారం పాఠశాల నుండి అత్యధికంగా 14ఎగ్జిబిట్స్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ప్రదర్శనకు కృషి చేసిన సుదర్శన్ బాబు, ఖాదర్ పాష లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థి జశ్వంత్ ద్వితీయ స్థానం సాధించడంపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, సంతోష్ కుమార్, పైడి రాజు, మధు సంతోషం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**బచ్చన్నపేట, నవంబరు 29 ప్రభాతవార్త :**



డీసిసి అధ్యక్షులు లకావత్ ధనవంతి, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే సర్పంచు అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖరారు అయిన సర్పంచ్ అభ్యర్థులు బోనకొల్లూర్ చిక్కుడు కృష్ణ, నారాయణపురం పరిదే శ్రీనివాస్, లక్ష్మాపూర్ శివరాత్రి పూజిత తిరుపతి, బండనాగారం, ఇజ్జగిరి రాములు, గంగాపూర్ ఎడ్ల మధుసూదన్ రెడ్డి, పోచన్నపేట కొయ్యడి శ్రీనివాస్, ఇటికాల పల్లి జెరిపోతుల రాజు, దబగుంటపల్లి కందుల పూజ లు ఖరారయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇతర పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ గూటికి చేరారు. సర్పంచ్ అభ్యర్థుల ఎన్నిక ఇన్చార్జిలు హరిబాబు, మసూద్, నల్లగొని బాలకిషన్ గౌడ్, మాసపేట రవీందర్ రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, దత్రపు నరేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో కౌలురైతు ఆత్మహత్య

**రఘునాథపల్లి, నవంబరు 29 ప్రభాతవార్త :**



ఆర్థిక ఇబ్బందులు తాళలేక కౌలురైతు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆంధ్రతండాలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాలోతు రమేష్(39) తనకు తొమ్మిది గుంటల వ్యవసాయ భూమి ఉంది. దీనికి తోడు నర్మెట మండలకేంద్రాన్నికి చెందిన మత్త రచి వద్ద నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తిసాగు చేయగా ఇటీవల కురిసిన వర్షం కారణంగా పత్తి దిగుబడి రాకపోవడంతో రూ.10లక్షల అప్పు అయ్యింది. ఆరోగ్యం సహరించకపోవడంతో అప్పు ఏలా తీర్చేదనే మనస్థాపం చెంది పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు గమనించి చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి పిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ట నరేష్ యాదవ్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్‌ఎగ్జిబిషన్‌కు ఎంపికైన పడమటికేశ్వాపూర్ విద్యార్థి

**బచ్చన్నపేట, నవంబరు 29 ప్రభాతవార్త :**




రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు మండలంలోని పడమటికేశ్వపుర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రధానోపాధ్యాయులు జాటోతు విజయ తెలిపారు. మండలంలోని పడమటి కేశ్వాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు శశాంక్, నవీన్ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యారు. వారు సాధించిన ఈ విజయానికి మార్గదర్శకురాలైన శిక్షకురాలు జి. లలిత సహకారం ఎంతో అభినందనీయం. ప్రధానోపాధ్యాయులు జాటోతు విజయ విద్యార్థులను అభినందించారు.

## బిషప్ తుమ్మబాల హైస్కూల్లో మాక్ ఎలక్షన్స్

**బచ్చన్నపేట, నవంబరు 29 ప్రభాతవార్త :**

తెలంగాణలో లోకల్ బాడీ ఎలక్షన్స్‌ను పురస్కరించుకొని మాకు ఎలక్షన్స్ నిర్వహించారు. విద్యార్థులను వార్డ్ వారిగా విభజించి వార్డ్ మెంబర్ ఎలా పోటీ చేయాలి సర్పంచ్ ఎన్నిక విధానం ఎలా ఉంటుంది కావలసిన అర్హతలు ఎన్నికల నిర్వహణ ఓట్లు లెక్కపెట్టే విధానం రిజల్ట్ ప్రకటించే విధానం మొదలైన కీలకవిధులు విద్యార్థులు నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వై.బాలారెడ్డి విద్యార్థులను అభినందించారు. అలాగే బహుమతులు అందజేయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, భాస్కరాచారి, శాంత, ఫర్జానా, హారతి, అనిఫా, శ్రీలత విద్యార్థులను అభినందించారు.




# ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు పలు సూచనలు

**జనగామ టౌన్, నవంబరు 29 ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీచేసే అభ్యర్థులకు పలు అంశాలపట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి ఎన్నికల అధికారులు సూచనలు చేశారు. ఈసందర్భంగా అభ్యర్థులు పెట్టుకునే పబ్లిక్‌మీటింగ్‌లకు, ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఉపయోగించే వాహనాల వినియోగం, వాటి అనుమతులు ఎలా తీసుకోవాలి అనే అంశాలపట్ల సూచనలు చేశారు.

**– పబ్లిక్‌మీటింగ్ పెట్టుకోవడానికి తీసుకోవాల్సిన అనుమతులు..:**

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అలాగే పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారం కోసం పబ్లిక్ మీటింగ్ పెట్టుకోవడానికి, ర్యాలీలు నిర్వహించడానికి, మైకులు పెట్టుకోవడానికి సంబంధిత మండల తహసీల్దార్‌కి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుందని, తహసీల్దార్ స్థానిక ఎస్‌హెచ్‌ఓ ద్వారా వారికి అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలింగ్ పరిసమాప్తం కావడానికి నిర్ణయించిన సమయానికి ముందు 44గంటల నుండి బహిరంగ సభలను నిర్వహించటం, ఊరేగింపులు చేయడం నిషిద్ధం అని సూచించారు. అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు అలాగే రోడ్‌షో ల వద్ద లౌడ్ స్పీకర్లు ఉదయం 6గంటల నుండి రాత్రి పది గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, ఈ నిబంధనను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే పోలీస్ అధికారులు లౌడ్ స్పీకర్‌లను జప్తు చేయడానికి అధికారం కలిగి ఉంటారని తెలిపారు.

**– ఎన్నికల ప్రచారానికి వాహనాల వినియోగం..:**

సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులు గ్రామపంచాయతీ పరిధిలో తమ ప్రచారానికి ఒక వాహనాన్ని ఉపయోగించడానికి అనుమతిస్తారని, అభ్యర్థులు ప్రచారానికి వినియోగించేందుకు ప్రతిపాదించిన వాహనాల వివరాలను సంబంధిత తహసిల్దార్లకు ముందుగా తెలియజేయాల్సి ఉంటుందన్నారు. వార్డు సభ్యుని పదవికి పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం కోసం ఎలాంటి వాహనాన్ని ఉపయోగించకూడదని తెలిపారు.

**– పోలింగ్ రోజున వాహనాల వినియోగం..:**

పోలింగ్ రోజున గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీచేసే అభ్యర్థులు ఒక వాహనాన్ని ఉపయోగించేందుకు మాత్రమే అనుమతిస్తారని, పోలింగ్ రోజున ఇతర వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరన్నారు. వార్డు విస్తీర్ణం చాలా తక్కువ ఉంటుంది కాబట్టి వార్డు మెంబర్ పదవికి పోటీ చేసే అభ్యర్థులకు వాహన అనుమతి ఉండదని సూచించారు.

**–వాహన అనుమతులు..:**

సంబంధిత తహసిల్దార్లు నిర్ణిత నమూనాలో గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు పోటీచేసే అభ్యర్థులకు మాత్రమే వాహన పర్మిట్లను జారీ చేస్తారని, వాహన పర్మిట్ అసలు ప్రతి వాహనం ముందు వైపు అద్దంపై అభ్యర్థులు అతికించాల్సి ఉంటుందని తెలిపారు.

# శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలి

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త

శాస్త్రీయ విద్యా విధానానికై విద్యార్థులు పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా 23వ మహాసభ సందర్భంగా నర్సంపేటలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం బిగిపిడికి జెండాను జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ జెండాను ఎగరవేయగా ప్రతినిధుల సభలో అమరవీరుల సంతాప తీర్మానాన్ని పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ప్రవేశపెట్టాడు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పిడిఎస్యూ విద్యార్థి సంఘం అని కొనియాడారు. ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పిడిఎస్యూ లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. గత 50 సంవత్సరాలుగా దేశంలోని పీడిత, తడిత ప్రజల విద్యార్థుల భవిష్యతే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా బలోపేతం కావాలని, శాస్త్రీయ విద్యా సాధనకై,




అందరికీ సమానమైన విద్యాను అంధించాలని అలుపెరుగని పోరు నిర్వహించిందని, ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను, మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని అన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద విద్యార్థుల గొంతుగా నిలిచింది ఈ క్రమంలో ప్రభుత్వ నిర్బంధంలో అనేకమంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను ఈ సమాజం కోసం అర్పించారు వారిలో జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్, దుస్సా చేరాలు, ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి, వీరన్న, యానాల మల్లారెడ్డి వీరందరూ శాస్త్రీయ విద్యాసాధనకై, సమాజంలో అందరికీ సమానమైన విద్య, అసమానతలు లేనటువంటి సమ సమాజ స్థాపన కోసం తమ జీవితాలను త్యాగం చేశారు వారి ఆశయ సాధనలో విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు మాజీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, పి డి ఎస్ యు జిల్లా నాయకులు పర్వాన్, ఎడవెల్లి అనిల్, సిద్దు, సుభాష్ చంద్రబోస్, రాకేష్, సాయి, వినయ్, నవీన్, పవన్, శ్రీధర్ అఖిల్, రాము విక్రమ్, వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.




## సంతోషిమాత సమాఖ్య అధ్యక్షురాలిగా నర్మద

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త



పట్టణపేదరిక నిర్మూలన సంస్థ సంతోషిమాత సమాఖ్య అధ్యక్షురాలిగా బుర్ర నర్మద ఎన్నికయ్యారు. శనివారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలో భాగంగా సభ్యులు నర్మదను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యదర్శిగా జి. మంజుల, కోశాధికారిగా బేతి రాధిక, సహాయ కార్యదర్శిగా కొత్తం స్వరూప, ఉపాధ్యక్షురాలిగా బండి అరుణలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక మెప్మా అధికారులు రేణుక, మున్సిపల్ కమిషనర్ల సమక్షంలో ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ మహిళా నాయకురాలు సస్పెండ్

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజినీ భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ వార్డు సభ్యులు తక్కళ్లపెల్లి ఉమాలను, నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి శనివారం బహిష్కరిస్తున్నట్టు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాకాంగ్రెస్ మహిళా నాయకురాలు సస్పెండ్నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్గత కొన్ని రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజినీ భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ వార్డు సభ్యులు తక్కళ్లపెల్లి ఉమా లను, నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి శనివారం బహిష్కరిస్తున్నట్టు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి వీరికి కాంగ్రెస్ పార్టీతో గాని, పార్టీ కార్యకలాపాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి నుండి వీరికి కాంగ్రెస్ పార్టీతో గాని, పార్టీ కార్యకలాపాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు.

## విజ్ డమ్ ప్రీస్కూల్ లో సీసన్స్ డే వేడుకలు

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త



పట్టణంలోని విజ్ డం ప్రీ ప్రైమరీ స్కూల్లో సీసన్ స్టే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు వర్షాకాల విశిష్టతను, ఈ కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మనోహరంగా వినిపించారు. వర్షంలో తడిసిన యెడల వచ్చే వ్యాధుల గురించి చిన్నారులకు ఉపాధ్యాయులు వివరించారు. వేసవి కాల విశిష్టత గురించి మరి కొంతమంది విద్యార్థులు వివరించారు. ఎండలో తిరగడం వల్ల శరీరం డిహైడ్రేషన్కు గురై మూర్చపోతారని చిన్నారులు వివరించారు. విద్యార్థులు అకారణంగా ఎండకు బయటికి వెళ్లడం వలన వడదెబ్బ తగులుతుందని ఉపాధ్యాయులు వివరించారు. కావున చిన్నారులు విధిగా మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు తీసుకోవాలని వారు వివరించారు. చలికాల విశిష్టతను, చలికాలంలో ధరించే దుస్తుల గురించి చిన్నారులు వేషాధారణలో వివరించడం జరిగింది. చలికాలంలో బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా శరీరానికి వ్యాజిలెన్ లేదా కొబ్బరి నూనెను కాళ్ళకు, చేతులకు విధిగా రాయాలని తద్వారా శరీరం ప్రకాశవంతంగా ఉంటుందని ఉపాధ్యాయులు వివరించారు. ఈ మూడు కాలాల ప్రాముఖ్యతను, ఉండే విధానాన్ని, ధరించే దుస్తులను, తీసుకొనే జాగ్రత్తలను, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, అకాడమిక్ అడ్వైజర్ నాజియ ఇక్బాల్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జి హారిక, ఉపాధ్యాయులు దివ్య, సరితారాణి, మాధవి, రాధిక, అఖిల, స్వాతి, సౌజన్య, రవళి, సుజాత, రజనీ కుమారి, కళ్యాణి, శ్రీలత, భద్రయ్య, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం సభస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త



సీఎం సభ ఏర్పాట్లలో భాగంగా సభ స్థలాన్ని హెలిపాడ్ ల్యాండింగ్ స్థలాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పరిశీలించారు. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్లో దామర చెరువుకు ఎదురుగా ఉన్న జిల్లా మెడికల్ కాలేజీ ఎదురుగా డిసెంబర్ 5వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే బారి బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని, హెలిపాడ్ ల్యాండిగ్ స్థలాలను పరిశీలించారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం

చెన్నారావుపేట, నవంబర్29, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం పాలభిషేకం నిర్వహించారు. నవంబర్ 29 దీక్ష దివాస్ దినోత్సవం పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్షా దివాస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక రోజు, గల్లీ గల్లీని కదిలించి, ఢిల్లీని ఉరికించిన దీక్ష అని పేర్కొన్నారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో.. అంటూ 2009, నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య, జున్నుతుల మహేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, బానోత్ గణేష్, మాదారపు శ్రీనివాస్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్, మాజీ సర్పంచులు కుండే మల్లయ్య, హంస విజయరామరాజు, ములుక సాంబయ్య కవి, గట్ల రాంబాబు, కిష్టయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల సాంబయ్య, మెడబోయిన కుమారస్వామి, మూడు రమేష్, బోడ మురళి నాయక్ పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త




రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదట సర్పంచ్ ఎన్నికలు రానున్నందున పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలు తీరును ప్రజలకు వివరించాలని కోరారు. అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అభినందిస్తున్నారని వారి సహకారంతో రాబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు, స్థానిక సొసైటీ చైర్మన్ బొబ్బ రమణ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని వాహనాలు నడిపితే చర్యలు

దుగ్గొండి, నవంబర్ 29, ప్రభాతవార్త

అనుమతి లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై రావుల రణధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శనివారం వరంగల్ లోని నర్సంపేట ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలను దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహనం నడిపే ముందు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్ సి ఇన్సూరెన్స్, తప్పకుండా కలిగి ఉండాలని ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లరాదన్నారు.



## చిట్యాల మండలంలో పురుషుల కంటే స్త్రీల ఓట్లే ఎక్కువ

**మండలంలో మొత్తం ఓటర్లు 30698**

**మహిళ ఓటర్లు 15818...పురుషుల ఓటర్లు 14878**

**నేటి నుండి నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభం**

చిట్యాల, నవంబర్ 29 ప్రభాతవార్త ;

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చిట్యాల ఎన్నికల కమిషన్ మండలాన్ని రెండవ విడత లో చేర్చారు. మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా 218 వార్డుల్లో ఉన్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం 218 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 30698 ఉండగా 15818 మహిళా ఓటర్లు, 14878 పురుషుల ఓటర్లు ఉన్నాయి. సుమారుగా వెయ్యి మహిళా ఓట్లు అధికంగా ఉండడం విశేషం. గ్రామాల వారిగా ఓటర్ల సంఖ్య ఇలా ఉన్నాయి. అందుకు తండా గ్రామంలో 1326 మంది ఓటర్లు, భావు సింగ్ పల్లి లో 931 , చైన్ పాకలో 260, చల్లగరిగ లో 3925, చింతకుంట రామయ్య పల్లి లో 811, చిట్యాలలో 3659, దూతుపల్లిలో 582, గిద్దె ముత్తారంలో 1198, గోపాల్ పూర్ లో 1745, గుంటూరు పల్లిలో 535, జడల్ పేటలో 1804, జూకల్ లో 3185, కైలాపూర్ లో 626, కాల్వపల్లి లో 443, కొత్తపేటలో 796, లక్ష్మీ మ్మపురం తండలో 290, ముచ్చిని పర్తి లో 641, నైన్ పాకలో 1858, నవాబుపేటలో 1543, పాశి గడ్డ తండా లో 265, రామచంద్రాపురంలో 358, తిరుమలాపూర్ లో 1476, వరికోలుపల్లిలో 587, వెంచరామిలో 483, ఒడితల లో 969, ఏలేటి రామయ్య పల్లి లో 402 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అలాగే అదర్స్ కు సంబంధించి రెండు ఓట్లు గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియ అనంతరం డిసెంబర్ 14న గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## నేటి నుండి నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభం

**మండలాన్ని 8 క్లస్టర్లుగా ఏర్పాటు**

చిట్యాల, నవంబర్ 29 ప్రభాతవార్త :



మండలంలో ఆదివారం నుండి నామినేషన్ ల దాఖలు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల కు పోటీ చేసే అభ్యర్థులు తాము కేటాయించిన క్లస్టర్ గ్రామాలలో నామినేషన్ లు దాఖలు చేయాలని చెప్పారు. మండలంలో మొత్తం 8 కష్టాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అందుకు తండా గ్రామపంచాయతీలో అందుకు తండతో పాటు కాల్వపల్లి, గిద్ద ముత్తారం, వెంచరామి గ్రామాల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. అలాగే నైన్ పాక క్లస్టర్ లో రైతు వేదికలో నామినేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, నైన్ పాక, షైన్ పాక, వరి కోలుపల్లి గ్రామాల అభ్యర్థులు, జడల్ పేట క్లస్టర్ లో జడల్ పేట, రామచంద్రపురం, బావు సింగ్ పల్లి , కొత్తపేట గ్రామాల అభ్యర్థులు, ఒడితల క్లస్టర్ లో ఒడితల, గోపాల్ పూర్, దూత్ పల్లి, పాసిగడ్డ తండా, లక్ష్మీ మ్మపూర్ తండా అభ్యర్థులు, చల్లగరిగ క్లస్టర్ లో చల్లగరిగ, ముచినిపర్తి అభ్యర్థులు, తిరుమలాపూర్ క్లస్టర్ లో తిరుమలాపూర్, జూకల్, గుంటూరువల్లి అభ్యర్థులు, చిట్యాలలో చిట్యాల గ్రామపంచాయతీ అభ్యర్థులు, నవాబుపేట క్లస్టర్ లో నవాబుపేట, కైలాపూర్, చింతకుంట రామయ్యపల్లి, ఎలేటి రామయ్య పల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయాలని ఎంపీడీవో తెలిపారు. ఆదివారం నుండి డిసెంబర్ 2 వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 ;00 గంటల వరకు నామినేషన్ పత్రాలను స్వీకరించబడతాయని ఎంపీడీవో జయశ్రీ తెలిపారు. నామినేషన్ ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు, అధికారులు, అభ్యర్థులు, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.




## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన డి.ఎస్.పి సంపత్ రావు

చిట్యాల, (మొగుళ్లపల్లి) నవంబర్ 29 ప్రభాతవార్త ;

మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాన్ని భూపాలపల్లి డీఎస్పి సంపత్ రావు శనివారం సందర్శించారు. నామినేషన్ ల సరళిని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్లను ప్రశాంత వాతావరణంలో దాఖలు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. డీఎస్పీ వెంట సీఐ మల్లేష్, ఎస్సై అశోక్, సిబ్బంది ఉన్నారు.



# గాంధీ చూపిన మార్గంలో తెలంగాణ సాధించుకున్నాం

**కెసిఆర్ సంకల్పబలంతో**

**తెలంగాణను సాధించుకున్నాం**

**దీక్షా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు**

భూపాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, వి ఆర్ ఎస్ వి నాయకులు, మహిళా నాయకురాలు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ ఫోటో గ్యాలరీ విద్యార్థులు విద్యార్థినులతో కలిసి వీక్షి ంచారు, అనంతరం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేషెంట్స్ కి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ 2009 నవంబర్ 29 నాడు మహనేత కెసిఆర్ దీక్షా దివస్ పేరుతో చేసినటువంటి ఆమరణ నిరాహార దీక్షతోనే నేడు తెలంగాణ వచ్చింది. కేసీఆర్ ప్రపంచంలో అనేక ఉద్యమాలను స్టడీ చేసి ఒక లక్ష్యాన్ని సాధించాలంటే ఏ మార్గాన్ని ఎంచుకుంటే లక్ష్యాన్ని సాధించగలుగుతామో తెలుసుకొని హింస వైపు ఉద్యమాన్ని తీసుకెళ్తే పాలకులు తొందరగా దీన్ని కంట్రోల్ చేస్తారని భావించి, మహాత్మా గాంధీ చూపెట్టినటువంటి అహింసా మార్గంలో మహాత్మా గాంధీ గారి స్ఫూర్తితో ఆనాడు దీక్షా దివస్ పేరుతో ఆమరణ నిరాహార దీక్షను మొదలుపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన మొదలుపెట్టిన ఆమరణ నిరాహార దీక్షలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమై కెసిఆర్ దీక్ష చేస్తుంటే ఆంధ్రపాలకులు దీక్షను విరమింపజేయాలని కెసిఆర్ ను ఖమ్మం నుంచి హైదరాబాద్ తీసుకువస్తుంటే అదే సమయంలో శాసనసభ జరుగుతున్నప్పటికీ దానిని పక్కనపెట్టి నేను నాతో పాటు కొంతమంది ఎమ్మెల్యేలం దీక్ష చేస్తున్న కేసీఆర్ వద్దకు వెళ్లి పరామర్శించగా, కెసిఆర్ నా చేతిలో చేయి వేసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తేనే తెలంగాణ వస్తుందని చెప్పడం జరిగింది, వెంటనే స్పందించి సార్ కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పాజిటివ్ గా కేంద్ర ప్రభుత్వం రియాక్ట్ అయితది, మీ దీక్షతో ఇప్పటికే ఢిల్లీలో ఉండేటువంటి పీఠాలు కదిలే పరిస్థితి ఉన్నదనీ, ఇక్కడ ఉండేటువంటి తెలంగాణ సమాజమంతా కూడా మీ దీక్ష పూర్తి సంఘీభావంతో ఉన్నదనీ వస్తుందని చెప్పినమన్నారు. తర్వాత మేము అందరం కూడా ఆనాటి ముఖ్యమంత్రి రోశయ్య దగ్గరికి వెళ్లి, తెలంగాణ అంశం ఏంటని, తెలంగాణ రాకపోతే రాష్ట్రంలో చాలా ఇబ్బంది ఏర్పడుతుందని, ఊళ్లల్లో తిరగలేని పరిస్థితి వచ్చిందని ప్రశ్నించామన్నారు. ఆ వెంటనే మళ్ళీ కేంద్రానికి సమాచారం అందించగా దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం నాటి కేంద్ర హోం మంత్రి చిదంబరంతో డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ ఇస్తున్నామని ప్రకటన చేశారన్నారు. ఆ తర్వాత అసెంబ్లీలో ఆంధ్ర పాలకులు పెత్తనం ఉన్నప్పటికీ ఎదురించి అసెంబ్లీలో తెలంగాణ బిల్లును పాస్ చేపించి, పార్లమెంటుకు పంపించి బిల్లు పాస్ అయ్యేవరకు కేంద్రం వెంబడే పడ్డామన్నారు. మహనేత కెసిఆర్ దీక్ష ఫలితంగానే నేడు తెలంగాణను సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కెసిఆర్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దాడన్నారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిచిన మహనేత కేసిఆర్ అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి, మిషన్ భగీరథ తో ఇంటింటికి త్రాగునీరు అందించి, 24 గంటల మేలైన విద్యుత్తు అందించాడన్నారు. అంతేకాకుండా ప్రతి మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో సోషల్ వెల్ఫేర్ జూనియర్, డిగ్రీ, పిజి, కాలేజీ లతోపాటు మెడికల్ కాలేజీలను సైతం కట్టించి విద్యావ్యవస్థను పటిష్ఠ పరిచారన్నారు. ఒక ఆమోదమైన ఆలోచనతో గ్రామ గ్రామాన డంపింగ్ యార్డ్, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు నిర్మించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నారు. నాడు నై తెలంగాణ అన్న రేవంత్ రెడ్డిని నేడు సీఎం చేస్తే కామారెడ్డిలో బీసీలకు ఇచ్చిన హామీని పక్కనపెట్టి ఆగమేఘాలమీద స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాడన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం ఆర్థిక పరిస్థితి దుర్భరంగా మారిందని, మహేష్ కుమార్ గౌడ్ మాటలు గాల్లో మాటలు అన్నారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే కంచంలో మెతుకులు లేకుండా చేసిందని, బీఆర్ఎస్ కార్యకర్తలంతా సమన్వయం తో పనిచేసి స్థానిక సంస్థలు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, అదే స్ఫూర్తితో మూడవసారి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి కెసిఆర్ సీఎం అయ్యేందుకు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి సహించలేని కెసిఆర్ ప్రత్యేక రాష్ట్ర సాధన ధ్యేయంగా 2001లో టిఆర్ఎస్ పార్టీని ప్రారంభించి సంకల్ప దీక్షతో ముందుకు వెళ్లి అనేక రకాల పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ అన్నారు. రాష్ట్రానంతరం ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి రాష్ట్రంలోని సబ్ బండ వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నారు అభివృద్ధిలో ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ కన్న కలలను సాకారం చేశాడన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో హైదరాబాదును సర్వాంగ సుందరంగా తయారు చేసి, రాష్ట్ర ప్రజలకు పాలన దగ్గర అవ్వాలని భావనతో చిన్న జిల్లాలను ఏర్పాటు చేసి జిల్లా కేంద్రాల్లో కలెక్టర్, ఎస్పీ, కార్యాలయాలతో పాటు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన మహనీయుడు అన్నారు. రాష్ట్ర రైతులు అభివృద్ధి చెందాలని కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ మ్మ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. బూటకపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీని ఏ ఒక్కటి నెరవేర్చకుండా గ్రామాల్లోకి పోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ కెసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా దీక్షాదివాస్

**-కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. శనివారం మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపి కవిత, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, మాజీ జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ దీక్ష దివాస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిందని, దేశ రాజకీయాలను ప్రజాస్వామ్యయుతంగా ఆకర్షించిందన్నారు. చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధిలో మొదటిస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్నంపెట్టే రైతన్నకు రైతుబంధు ప్రవేశపెట్టి గౌరవించారన్నారు. కేసీఆర్ ఉద్యమ ప్రస్థానాన్ని జ్ఞాపకం చేసుకొని మరల కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసి తెలంగాణను కాపాడుకుందామన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుడితి మహేందర్‌రెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, యం.డి ఫరీద్, మార్నేని వెంకన్న, శ్రీను, నెహ్రు, కిషోర్, ఏలేందర్, అర్జున్ చౌహాన్, బాలు, రఘు, కెఎస్ఎన్ రెడ్డి, దుర్గేష్, వెంకన్న, యాకుబ్‌రెడ్డి, రవికుమార్, కామామియా, దీపక్, జీవన్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

గార్ల,నవంబర్29,ప్రభాతవార్త:



గార్ల మండలంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పోచారం గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అమీర్, వెంకటరాములు, భరత్, ప్రకాష్, నరేష్, వెంకన్న, నాగరాజు, నగేష్, రవి, లింగయ్య, కొండల్, సుమన్, పాషా, నవీన్, బాలకృష్ణ, వెంకటేష్, ఇమ్రాన్, గణేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సైదయ్య, వెంకయ్య, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## విత్తన ముసాయిదా చట్టంపై అభిప్రాయ సేకరణ

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్29,ప్రభాతవార్త:



జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన ముసాయిదా చట్టం-2025పై శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధనపు కలెక్టర్ విత్తన డీలర్లు, ఫార్మర్ ప్రొడ్యూసర్, ఆర్గనైజేషన్ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులతో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి అనిల్‌కుమార్ మాట్లాడుతూ సీడ్‌యాక్ట్-1966, సీడ్ కంట్రోల్ ఆర్డర్-1983ను భర్తీ చేయడానికి డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు 2025ప్రతి పాదించబడిందన్నారు. నాణ్యమైన విత్తనాలు నాటే పదార్థాల ఉత్పత్తి, విక్రయం సరఫరాను నియంత్రించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడిందని, రైతులకు నాణ్యమైన ప్రమాణాలు గల విత్తనాలు అందేలా చూడడం, నకిలీ నాసిరకం విత్తనాల విక్రయాన్ని అరికట్టే చర్యలు తీసుకునేలా చేస్తుందని, విత్తనాల దిగుమతులను సడలిస్తూ రైతుల హక్కులను రక్షించడానికి ఉద్దేశించబడిందన్నారు. డ్రాఫ్ట్ సి బిల్లు 2025యొక్క ప్రధాన మార్పులు విత్తన రకాల నమోదు రైతుల సాంప్రదాయ రకాలు, ఎగుమతి కోసం మాత్రమే ఉన్న రకాలను మినహాయించి అన్ని వాణిజ్య విత్తనాలకు నమోదు తప్పనిసరి అని 1966చట్టంలో నోటిఫైడ్ చేసిన రకాలు ఆటోమెటిక్‌గా నమోదు చయబడుతాయన్నారు. నేరాలకు పాల్పడిన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్‌లకు 30లక్షల వరకు పెనాల్టీ, మూడు సంవత్సరాల జైలుశిక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, కెవికె శాస్త్రవేత్త దిలీప్, ఏడిఏలు శ్రీనివాస్, విజయ్ చంద్ర, విత్తన డీలర్లు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

మహబూబాబాద్ టౌన్,నవంబర్29,ప్రభాతవార్త:



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఎం.సభిత మాట్లాడుతూ క్రీడలు మనోధైర్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వారు ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచిపేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఈ.టిలు, సిబ్బంది రాజు, హరీస్, బిక్షపతి, దివ్యాంగులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

**మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 29



బయ్యారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో శనివారం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భానోత్ హరిప్రియ నాయక్ పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి,సంక్షేమాన్ని మరిచిపోయిందని ప్రజలకు వివరించాలన్నారు.పార్టీ బలోపేతం కోసం మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ మద్దతుదారుల గెలిపే లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, సత్యనారాయణ,వీరభద్రం,దేవజీ, కల్పనా సునీల్ నాయక్,వీరన్న, సంపత్ యాదవ్, కీర్తి ఉదయ్,శోభన్, శ్రీకాంత్, లెనిన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా అభ్యర్థుల ప్రచార ఖర్చునమోదు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గ్రామ పంచాయతీ ఎన్నికల పోటీలో నిలిచే అభ్యర్థుల ఖర్చులను నిర్ణిత ఫారంలో జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. అభ్యర్థుల ప్రచారఖర్చు నమోదుచేసే అంశంపైన వ్యయ పరిశీలకులు జయశ్రీ, ఎక్స్పెండిచర్ మానటరింగ్ నోడల్ ఆఫీసర్ కోదండ రాములు, మండల వ్యయ పరిశీలకులు, అన్ని మండలాల ఎంపీడీఓలతో మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ రిజ్వాన్‌బాషా శనివారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థులు ఎంతమేరకు ఖర్చు పెట్టాలానే అంశంమీద పూర్తిగా ఎంపీడీఓలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిమితిని ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. ఫైనల్‌గా పోటీలో ఉండే అభ్యర్థులకు ఇచ్చిన ఎన్నికల వ్యయముల ఖాతా నిర్వహణ రిజిస్టర్‌లో పొందుపరిచిన ప్రొఫార్మా 1,2,3లలో నమోదు అయిన ఖర్చు వివరాలని వ్యయ పరిశీలకులు పక్కాగా చెక్ చేయాలన్నారు.ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎంసీఎంసీ టీంలు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రేట్ చార్ట్ ప్రకారం మాత్రమే అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓలు, తహసీల్దార్‌లు సమన్వయం చేసుకొని పోటీలో ఉండే అభ్యర్థులకు వివిధ రకాల అనుమతులను నిర్ణిత గడువులోగ ఇవ్వాలన్నారు.

## న్యూడెమోక్రసి పార్టీకి మాజీ సర్పంచ్ కవిత రాజీనామా

బయ్యారం,నవంబర్29,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీ మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కవిత-కృష్ణ దంపతులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి పార్టీ వలన ఆర్థిక నష్టాలకు గురైయ్యామని, పార్టీ అభివృద్ధికి విశేష కృషిచేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా జగ్గుతండా సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలువాలని చెప్పి ఇప్పుడు మాట మార్చి వేరే అభ్యర్థిని సూచించామని న్యూడెమోక్రసి నాయకులు తెలిపారని, ఇలా చెయడం మమల్ని తీవ్రంగా బాధించిందని దాని కారణంగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తదుపరి ఏ పార్టీలో చేరేది త్వరలో ప్రకటిస్తామన్నారు. కష్టపడి పనిచేసే వారికి సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి పార్టీలో స్థానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## మీడియా సెంటర్, కంట్రోల్‌రూం ఏర్పాటు

మహబూబాబాద్ టౌన్,నవంబర్29,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ కంట్రోల్‌రూం, హెల్ప్‌లైన్ సెంటర్‌లను శనివారం జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు పిర్యాదులు వచ్చినా, మీడియాలో ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించి వెంటనే స్పందించాలన్నారు. ఎన్నికల్లో పిర్యాదులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్: 9100817108కు సమాచారం ఇవ్వాలన్నారు. డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, అధికారులు స్వరూప, పుల్లారావు, ఫిరోజ్, రాము, సిబ్బంది విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలకు చేయూత నందించాలి

తొర్రూరు నవంబర్ 29 ప్రభాతవార్త

సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని లయన్స్ క్లబ్ జిఎల్ టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరు శారద అన్నారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప,అనిల్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతుల సహకారంతో డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణీ చేశారు. కస్తూర్బా పాఠశాలలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన పొందుతున్న ఆరుగురు విద్యార్థినీలకు రూ. 6 వేల విలువగల పట్టు చీరలను పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తో కలిసి అన్న ప్రసాద



వితరణ చేపట్టారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినీల ఆరోగ్య పరీక్షల కోసం రూ. 5 వేల విలువగల పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ సేవా తరుణి ఆధ్వర్యంలో అద్భుతమైన సేవలను అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి నేతృత్వంలో కార్యవర్గ ప్రతినిధులంతా నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంస నీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని, దానికి స్థానికులు చేయూత నందిస్తున్నారని తెలిపారు. ప్రజా సేవ చేసే వారికి స్థానికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్యాబినెట్ నెంబర్ డాక్టర్ నాగవాణి, కోశాధికారి వేముల మంజుల, ప్రతినిధులు తల్లాడ హీరదర్, బిజ్జాల సోమయ్య, రేవూరి శ్రీనివాస్, ధరావత్ విమల, రేణుక దేవి, చలువాది సత్యనారాయణ, అనుపమ వంశీ ఉమారెడ్డి, వినయ్, మోనిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

### సర్పంచ్ బరిలో ఎంటెక్ విద్యార్థిని 'ప్రశాంతి'

నెల్లికుదురు, నవంబర్ 29, ప్రభాతవార్త



ప్రజాసేవ చేయాలనే ధృడలక్ష్యంతో నేను సాంకేతిక పరిజ్ఞానంలో బిటెక్‌తోపాటు ఎంటెక్ చదువుకున్నప్పటికి నా పరిజ్ఞానాన్ని వినియోగించి, నా రావిరాల గ్రామం గత సంవత్సరంలో కురిసిన అతిభారీ వర్షాలకు చెరువు తెగి గ్రామంలో రోడ్లన్నీ పాడైపోవడంతో పాటు గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు చేయాల్సి ఉంది, సేవాభావం అంటే తనకు ఇష్టమని అందుకే ప్రజాసేవ చేయడానికి రావిరాల గ్రామ సర్పంచ్‌గా జనరల్ మహిళకు అవకాశం రావడంతో తాము శనివారం నామినేషన్ వేసినట్లు కడారి ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ... మా కుటుంబంలో రాజకీయంగా మా మామ కడారి ఐలయ్య ఇదే గ్రామానికి సర్పంచ్‌గా పదవి నిర్వర్తించి గ్రామంలో డ్రికింగ్ వాటర్ సౌకర్యం, రోడ్లు సౌకర్యం, పాఠశాల భవనం నిర్మాణం, అంగన్‌వాడీ భవనం నిర్మాణాలు చేయించి గ్రామాన్ని అభివృద్ధి చేశారు. గతంలో చెరువు తెగిన సమయంలో గ్రామ ప్రజలకు ఎన్నో విధాలుగా సహాయ సహాకారాలు అందించారు తనవంతుగా ఊరుకోసం ప్రజా సేవచేయడానికి ముందుకొస్తున్నట్లు చెప్పుకొస్తూ, ప్రజలు అశీర్వధించాలని కోరారు.

## నైనాల బిఆర్ఎస్ అభ్యర్థిణిగా యాసం సంధ్య రమేష్

**సర్పంచ్, 10 వార్డ్ సభ్యులకు నామినేషన్లు**

**శ్రీరామగిరి బిఆర్ఎస్ అభ్యర్థి గా మద్దెల రమేష్**

నెల్లికుదురు, నవంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని నైనా భారత రాష్ట్ర సమితి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిణిగా బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ సతీమణి సంధ్య ను పార్టీ ప్రకటించగా శనివారం సర్పంచ్ అభ్యర్థి సంధ్య తోపాటు 10వార్డ్ లకు అభ్యర్థులు వార్డ్ సభ్యులు కోసం నామినేషన్ సమర్పించారు. వార్డుల వారిగా అభ్యర్థులు 1వ వార్డ్ ఆకుల యాకయ్య, 2వ గిరిశెట్టి అరుణ, ఏర్పుల సరిత, 3వ శివార్ల ఎలేంద్ర, 4వ యాసం వెంకటేశ్వర్లు, 5వ బొడ్డు విజయ్, 6వ ఆకుల వెంకటేష్, 7వ ఆకుల జ్యోతి, 8వ ఏర్పుల శృతి, 9వ నారాబోయిన రమా, 10వార్డ్ అభ్యర్థి గా పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ నామినేషన్ దాఖాలు చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, ఆవుల సాయిమల్లు, దండేంపల్లి వెంకట సాయిలు, బత్తిని అజయ్ తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ఘనంగా దీక్ష దివాస్ వేడుకలు

నెక్కొండ, నవంబర్ 29, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రంలో శనివారం టిఆర్ఎస్ నాయకులు ఘనంగా దీక్ష దివాస్ వేడుకలను నిర్వహించారు. నెక్కొండ పట్టణ కేంద్రంలో కెసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడుతూ తెలంగాణ నలుదిశలను ఏకం చేసిన రోజు తల్లి తెలంగాణకు వీరతిలకం దిద్దిన నవంబర్ 29,2009 తెలంగాణ చరిత్రను మలుపుతిప్పిన రోజు కోట్లాది మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు. కేసీఆర్ గారు తన ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు సిద్ధమైన రోజు, తెలంగాణ జైత్రయాత్ర లేదా కేసీఆర్ శవయాత్ర తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అనే సంకల్పంతో దీక్ష ప్రారంభించిన రోజన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో చారిత్రాత్మకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు కొణిజెటి బిక్షపతి, కారింగుల సురేష్ గౌడ్, నాయకులు గాదె భద్రయ్య, కట్కూరి నరేందర్ రెడ్డి, ఈదునూరి యాకయ్య, బక్కి కుమారస్వామి, తోట సాంబయ్య, మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం, పొడిశెట్టి సత్యం, ఈదునూరి వెంకన్న, పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఔషధ వైద్య సేవలో 42 సంవత్సరాల అలుపెరుగని మహర్షి పద్మజదేవి

**సిఎంఎస్ లో ఘనంగా పద్మజ దేవి**

**పదవి విరమణ మహోత్సవం**

భూపాలపల్లి టౌన్ (గణపురం), నవంబర్ 29, ప్రభాతవార్త:



ఔషధ వైద్య సేవలో అలుపెరుగని మహర్షి లా 43 సంవత్సరాల తన అమూల్యమైన సేవలు అందించిన ఫార్మసీ ఆఫీసర్ పద్మజ దేవి అని తెలంగాణ రాష్ట్ర ఫార్మసి ఆఫీసర్ అధ్యక్షులు బి సుదర్శన్ గౌడ్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి సమీపంలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్ లో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ పద్మజదేవి సుబ్రహ్మణ్యం పదవి విరమణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, జిల్లాలోని ఫార్మసీ ఆఫీసర్స్ , వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పదవి విరమణ సందర్భంగా మాట్లాడుతూ.. అతి చిన్న వయసులో ఉద్యోగాన్ని పొంది 43 సంవత్సరాలు ఫార్మసీ ఆఫీసర్‌గా పద్మజ దేవి అమూల్యమైన సేవలు అందించారని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మొదటిసారిగా పదమి విరమణ పొందిన వ్యక్తి పద్మజదేవిగా తెలిపారు. పదవి విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రి అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం, ఫార్మసీ ఆఫీసర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్, జిల్లా అధ్యక్షుడు సదయ్య, ఏడి యాదగిరి, ఆఫీస్ సూపరిండెంట్ సమ్మయ్య, పాషా, హబీబ్ , ఆర్ ఎం ఓ రాజేష్, ఫార్మసిస్ట్ ఆఫీసర్ సదయ్య, రఘుపతి స్వప్న, పున్నం, సుప్రియ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన నామినేషన్ల పర్వం

నెల్లికుదురు, నవంబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని 31 గ్రామపంచాయతీల్లో గ్రామసర్పంచ్, వార్డు సభ్యులకు స్వీకరిస్తున్న నామినేషన్ల పర్వంలో బాగంగా శనివారం చివరిరోజు కావడంతో అభ్యర్దుల ధృవపత్రాల కోసం, పోస్టాఫీస్సుల్లో జీరో అకౌంట్‌కోసం హడావుడితోపాటు సందడి నెలకొనగా, నామినేషన్ క్టస్లర్ కేంద్రాల వద్ద అభ్యర్దులు నామినేషన్ వేయడానికి రావడంతో స్థానిక ఎస్సై చిర్రరమేష్ బాబు పర్యవేక్షనలో అభ్యర్దులను క్యూలైన్లలో ఉంచి నామినేషన్ వేయడానికి పంపివ్వడంతో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మండలవ్యాప్తంగా నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా ముగిసింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంపీటీసీ సభ్యురాలు

చిట్యాల, నవంబర్ 29 ప్రభాతవార్త :

చిట్యాల ఎంపీటీసీ 1 కటుకూరి పద్మ నరేందర్ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా, మండల నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, గూట్ల తిరుపతి, చిలకల రాజ కొమురయ్య, తదితర నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే



గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో టేకుమట్ల మాజీ జెడ్పీటిసి పులి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకుడు దొబ్బెట రమేష్, నాయకులు దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, దెబ్బేట రవి, గుర్రపు తిరుపతి, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో చిట్యాల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కటుకూరి పద్మ ను ప్రకటించినట్లు తెలిసింది.

## కాజీపేట రైల్వే స్టేడియంలో జాతీయ స్థాయి సీనియర్ ఖో ఖో పోటీల ఏర్పాటు

నవంబర్29(ప్రభాతవార్త)కాజీపేట్

మండల్ 2026 జనవరి 10వ తారీఖు నుండి 15 తారీకు వరకు కాజీపేట రైల్వే స్టేడియంలో జాతీయ స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలను తెలంగాణ ఖో ఖో సంఘం నిర్వహించనున్నది.హైదరాబాదులో రాష్ట్రాధ్యక్షులు,జంగా.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఖో ఖో సంఘం బాధ్యులు మంత్రులు,దుద్దిల్ల.శ్రీధర్ బాబుని,పొన్నం ప్రభాకర్ ని,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,పటేల్.రమేష్ రెడ్డిని కలిసి త్వరలోనిర్వహించబోయే జాతీయ స్థాయి ఖో ఖో పోటీల సన్నహాకాలకు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి



చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాతి.కృష్ణమూర్తి,సంయుక్త కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్,ఆం గనైజింగ్,సెక్రటరీ,పులి.కిషోర్ కుమార్,తెలంగాణ జూడో సంఘం ప్రధాన కార్యదర్శి బైరబోయినన కైలాస్ యాదవ్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ స్వాగతం పలికిన మండల నాయకులు

కొత్తగూడ నవంబర్ 29 ప్రభాతవార్త :

నూతనంగా ఎన్నికైన కొత్తగూడ ముద్దుబిడ్డ అయూబ్ మహమ్మద్ తొలిసారి మండలం కు శనివారం రావడంతో మండల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు ఘన స్వాగతం పలికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి,మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్, జిల్లా సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ రూప్సింగ్, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్.సీనియర్ నాయకులు కర్ర జనార్దన్ రెడ్డి, రాజం సారంగం, గుమ్మడి సమ్మయ్య, వజ్జ వెంకట లక్ష్మీ మ సురేందర్, సోముల ప్రశాంత్ యాదవ్ రమేష్, చొప్పరి కుమార్ రంజిత్ , కిరణ్ , సిరిగిరి సురేష్ , దితరులు పాల్గొన్నారు.

## ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్ లో వెంటనే నమోదు చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ధర్మసాగర్ నవంబర్ 29 (ప్రభాత వార్త):

ధాన్యం విక్రయించిన రైతు వివరాలను వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల వేలేరు లలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశారని ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్ లో ఎందుకు ఎంట్రీ చేయలేదని కలెక్టర్ నిర్వాహకులను అడిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎన్ని గన్నీ సంచులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు.ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను కలెక్టర్ అడిగారు.కొనుగోలు కేంద్రాలలో రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కాంటా



పూర్తయిన వెంటనే ట్యాబ్ లో రైతు వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లో చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆన్నారు.గన్నీ సంచులను భద్రపరచుకోవాలని సూచించారు. ధాన్యం కాంటాలు పూర్తికాగానే సంబంధిత మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు.ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఏరోజుకు ఆ రోజుకే నమోదు చేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్ ఏ పి ఎం అనిత సీసీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లో రాష్ట్ర స్థాయికి ఎన్నికైన పైడిపల్లి విద్యార్థిని భూతం సాయి

నవంబర్ 29, ప్రభాతవార్త,

హన్మకొండ టౌన్ :వరంగల్ లోని తాళ్ల పద్మావతి ఫార్మసీ కాలేజీ నందు గత మూడు రోజులుగా జరుగుతున్న ఇన్స్పైర్ మానాక్ మరియు బాల వైజ్ఞానిక ప్రదర్శనలు సైన్స్ ఫెయిర్ నందు జడ్.పి.హెచ్.ఎస్ పైడిపల్లి విద్యార్థిని భూతం సాయి ప్రియ , గైడ్ టీచర్ బి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో తయారుచేయబడినటువంటి బయోడిగ్రే డబుల్ రాపర్స్ అండ్ కవర్స్ అనే ప్రాజెక్టు ఇన్స్పైర్ మనాక్ 2025 నందు రాష్ట్ర స్థాయికి ఎన్నిక కాబడింది. ఈ సందర్భంగా విద్యార్థినిని మరియు గైడ్ టీచర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తాజున్నీసా బేగం మరియు ఉపాధ్యాయులు అభినందించారు.



## రేవూరిని మర్యాదపూర్వకంగా కలిసిన పరకాల డిపో ఆర్టీసీ బీసీ సంఘం నాయకులు

నవంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని తన నివాసంలో ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ పరకాల డిపో కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పరకాల డిపో వద్ద త్వరలో ఏర్పాటు చేయబోతున్న జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్ఠాపనకు ముఖ్యఅతిథిగా రావాలని కోరారు. అనంతరం ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రితో మాట్లాడి త్వరలో పరిష్కరించాలని కోరుతూ విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య, రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ఎం. మంజుల, పరకాల డిపో అధ్యక్షుడు కే. దేవేందర్, డిపో కార్యదర్శి కే. ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. ప్రభాకర్, సహాయ కార్యదర్శి పి రాధిక, వైస్ ప్రెసిడెంట్ కే. పూర్ణ చందర్, ఎం నరేందర్, కోశాధికారి పి. రాధిక తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా ఏర్పుల సునీత

.. కేసముద్రం నవంబర్ 29 ప్రభాతవార్త.....

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ ఎన్నికల సర్పంచ్ అభ్యర్థిగా ఏర్పుల సునీత నామినేషన్ వేయడం జరిగింది . అలాగేవారితోపాటు బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా భీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏర్పుల సునీత మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మా మామయ్య ఏర్పుల యాకయ్య ఉప్పరపల్లి గ్రామ ఉపసర్పంచిగా ఎన్నో సేవలు అందించాడని ఉప్పరపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు భీఆర్ఎస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపిస్తే ఎలాంటి అక్రమాలకు అన్యాయాలకు పాల్పడకుండా నీతి న్యాయం కోసం గ్రామ అభివృద్ధి కొరకు సహకరిస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామ ప్రజల సమస్యల పట్ల నా వంతుగా స్వచ్ఛందంగా సేవ చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలందరికీ యువకులకు మహిళలకు విద్యావంతులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ ప్రజలు అందరు కూడా మంచి మనసుతో ఆదరించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాతోపాటు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్న అని అన్నారు

## ఎన్నికల చెక్‌పోస్టును సందర్శించిన ఎస్పీ

గూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని భూపతిపేట వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు వద్ద నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం రవాణా వంటి చట్టవిరుద్ధమైన చర్యలను అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. చెక్‌పోస్టు వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఈ మార్గంలో వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.

## చివరిరోజు నామినేషన్ల జాతర

నామపత్రాలతో అభ్యర్థుల క్యూలైన్స్

రాత్రి 9 గంటల వరకు దాఖలు

ఆన్‌లైన్ కోసం అధికారుల కష్టాలు

గూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త

పంచాయతి ఎన్నికల కోసం అభ్యర్థుల నామినేషన్ దాఖలుకు శనివారం చివరిరోజు కావడంతో అన్ని గ్రామాల నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు అభ్యర్థులు పెద్దెత్తున పోటీ పడ్డారు. వాస్తవానికి ఈనెల 27 నుండే నామినేషన్ల ప్రక్రియ చేపట్టగా మొదటి రెండు రోజులు ఈ తంతు మందకొడిగా కొనసాగింది. మండలంలోని 41 గ్రామపంచాయతీల్లో రెండో రోజు శుక్రవారం సాయంత్రం వరకు 15 పంచాయతీలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాని పరిస్థితి ఏర్పడింది. మిగిలిన పంచాయతీలకు కూడా అరకొరగా నామినేషన్లు దాఖలు కాగా చివరిరోజైన శనివారం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఎగబడ్డారు. దీంతో నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు మధ్యాహ్నం నుండే క్యూ కట్టాల్సి వచ్చింది. నిమినేషన్ల స్వీకరణ కొరకు క్లస్టర్ల వారీగా 12 గ్రామపంచాయతీల్లో కౌంటర్లు ఏర్పాటు చేసి ఆర్ఓలను నియమించారు. శుక్రవారం సాయంత్రం వరకు సర్పంచ్ స్థానాలకు 60, వార్డు స్థానాలకు 77 నామినేషన్లు మాత్రమే దాఖలు కాగా శనివారం పెద్దమొత్తంలో నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణ సమయం ముగిసే సమయానికి ప్రాంగణంలో వేచి ఉన్న అభ్యర్థులందరినీ నామినేషన్లు దాఖలు చేసేందుకు అనుమతించారు. కొన్ని చోట్ల అభ్యర్థుల రద్దీ దృష్ట్యా బందోబస్తులో ఉన్న పోలీసులు సీరియల్ నంబర్ ప్రకారం అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి వరస క్రమంలో వారిని నామినేషన్ దాఖలుకు అనుమతించారు. మండలంలో 41 స్థానాలకు సుమారుగా 120కి పైన, 354 వార్డు స్థానాలకు వెయ్యికి పైగా నామినేషన్లు దాఖలై ఉండవచ్చని భావిస్తున్నారు. ఆర్ఓలు స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాల్సి ఉండగా శనివారం రద్దీ ఎక్కువగా ఉండడంతో ఆ ప్రక్రియ అధికారులకు తలనొప్పిగా మారింది. నామినేషన్ కేంద్రాల వద్ద అంతకు ముందే ఏర్పాటు చేసిన డిటిపి ఆపరేటర్లకు తోడు మండల పరిషత్ కార్యాలయ సిబ్బందిని కూడా ఆయా కేంద్రాలకు తరలించి ఆన్‌లైన్ చేసే పనులను అప్పగించారు. ఒక్కో సెంటర్‌లో



సుమారుగా 150 నుండి 200 నామినేషన్ల వరకు ఆన్‌లైన్ చేయడానికి అధికారులు రాత్రి పొద్దుపోయే వరకు కసరత్తు చేయాల్సి వచ్చింది. మీడియాకు కూడా అధికారికంగా ఖచ్చితమైన సమాచారం అందని పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా గూడూరు మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్, వార్డు స్థానాలకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ నామినేషన్లు దాఖలు చేసారు. ఎస్టీ మహిళకు రిజర్వ్ చేసిన సర్పంచ్ స్థానానికి వాంకుడోతు సునితకొమ్మాలు, నూనావత్ అనితరమేష్, వాంకుడోతు మైబిశ్రీను, వాంకుడోతు లక్ష్మీకటార్‌సింగ్, గొంది పల్లవిలు తమ నామినేషన్లు దాఖలు చేసారు. అదేవిధంగా మండలంలోని దామరవంచ పంచాయతి సర్పంచ్ స్థానానికి భూక్య పద్మ కూడా తన నామినేషన్ దాఖలు చేసారు.

### వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా

# నాణ్యమైన విత్తనాలు అందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడానికి, నకిలీ విత్తనాలపై నిషేధం విధించడానికి, విత్తనాల దిగుమతిని సరళీకరించడానికి మరియు రైతు హక్కులను రక్షించడానికి నూతన విత్తన చట్టం ముసాయిదా ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసి కార్యాలయ సమావేశపు హాలులో



రైతులతో అభిప్రాయ సేకరణ చర్చా సదస్సుకు ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. నూతన విత్తన చట్టం-2025 రైతులు సలహాలు, సూచనలు అందించాలని ఆయన సూచించారు. భారత ప్రభుత్వం ప్రతిపాదించిన



నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పోలీస్, ఉద్యాన, విత్తన కంపెనీలు, ఇన్పుట్ డీలర్లు, రైతుల ఉత్పత్తి సంఘాలు అనుబంధ సంస్థలు, నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా పై చేయవలసిన మార్పులు, చేర్పులపై రైతులు, విత్తన డీలర్లు, ఇన్పుట్ డీలర్లు, రైతు సంఘాలు తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వాణిజ్య ప్రక్రియల సరళీకరణ, నిబంధనల ఉల్లంఘన జరిగినప్పుడు కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. నాణ్యత నియంత్రణ చర్యలు వంటి అంశాలను ఈ చట్టంలో స్పష్టంగా ఆయన పొందుపరిచినట్లు వివరించారు. పార్లమెంటులో ఈ చట్టాన్ని ఆమోదించడానికి ముందు, రైతులు, ఎన్జీఓలు, రైతు సంఘాలు, లబ్ధిదారుల అభిప్రాయాలను సమగ్రంగా సేకరించి, వాటిని ముసాయిదాలో పొందుపరిచి ఆమోదం తర్వాతే ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఈ ప్రతిపాదిత చట్టంలో మొత్తం 10 అధ్యాయాలు, 48 విభాగాలు ఉన్నాయి అని కలెక్టర్ వివరించారు. 1966 విత్తన చట్టంలోని లోపాలను సవరించి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన చట్టం రూపొందించబడినట్లు చెప్పారు. ఇలాంటి కీలక చట్టంపై ప్రతి రైతు తమ అభిప్రాయాలు, సూచనలు తప్పక తెలియజేయాలని కోరుతూ, అందుకున్న సూచనలను ప్రభుత్వంకు సమగ్ర నివేదికగా పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నరేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, ఉద్యాన వన అధికారి సునీల్ కుమార్, మహాదేవపూర్ వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీపాల్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రెండవ విడత నామినేషన్ ప్రక్రియ

**- నామినేషన్ స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే రెండవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు. జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాలకు సంబంధించిన 79 గ్రామపంచాయతీలు, 710 వార్డులకు జరిగే రెండవ విడత నామినేషన్



ప్రక్రియకి సంబంధించి అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నారన్నారు. నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని, నామినేషన్ కేంద్రంలో రద్దీలేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డులవారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి వందమీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరాని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీచేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

# రెండవ విడత నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

**వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ సిటీ నవంబర్ 29 ప్రభాతవార్త

జిల్లాలో గ్రామ పంచాయతీ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో వరంగల్ రెవెన్యూ డివిజన్ లోని మూడు మండలాల్లోని 91 గ్రామ పంచాయతీలు, 800 వార్డ్ సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ శనివారం సాయంత్రం నాటితో సజావుగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు.



ఈ నెల 30 నుండి డిసెంబర్ 02వ తేదీ వరకు రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ లోని దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో, వరంగల్ రెవెన్యూ డివిజన్ లోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని 117 సర్పంచ్ స్థానాలకు, 1008 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామపత్రాలు దాఖలు చేయవచ్చని, డిసెంబర్ 02 చివరి తేదీ అని సూచించారు. అన్ని కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచామని అన్నారు. ఎన్నికల నియమావళిని విధిగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు .

# నేటి నుండి బయ్యారం మండలంలో నామినేషన్‌ల స్వీకరణ

**-జెడ్పీసీఈవో పురుషోత్తం**

బయ్యారం, నవంబర్ 29, ప్రభాతవార్త:

నేటి నుండి బయ్యారం మండలంలోని 11సెంటర్‌లలో అభ్యర్థుల నామినేషన్‌ల పత్రాలను స్వీకరించడం జరుగుతుందని జెడ్పి సీఈవో పురుషోత్తం తెలిపారు. శనివారం ఎంపిడివో దీపిక అధ్యక్షతన మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు రెండో విడత పోలింగ్‌లో భాగంగా డిసెంబర్ 14న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే సర్పంచ్, వార్డు నామినేషన్ పత్రాలను నేటి నుండి డిసెంబర్ 2వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. బయ్యారం గ్రామ పంచాయతీలో ఒక సర్పంచ్, 14వార్డు సభ్యులకు నామినేషన్ పత్రాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్.ఓ స్వీకరిస్తారన్నారు. గౌరారం గ్రామంలో సర్పంచ్‌తో పాటు పది వార్డు సభ్యులకు, గురిమెల్లలో సర్పంచ్‌తో పాటు ఎనిదిమి వార్డు సభ్యులకు గౌరారం పంచాయతీ గ్రామంలో నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారన్నారు. ఇర్సులాపురంలో సర్పంచ్, పది వార్డు సభ్యులు, కోటగడ్డ జిపిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులకు నామినేషన్ పత్రాలను ఇర్సులాపురం పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారన్నారు. కంబాలపల్లి జిపిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు, జగ్గత్రావుపేటలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు, నారాయణపురంలో సర్పంచ్, ఆరు వార్డు సభ్యులు, అల్లిగూడెంలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలను కంబాలపల్లి పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారన్నారు. కొత్తగూడెం జి.పిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు, కోయగూడెం జి.పిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు, కస్తూరినగరంలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు, కాచనపల్లిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులకు కొత్తగూడెం పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారన్నారు. కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, పద్నాలుగు వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలను కొత్తపేట గ్రామపంచాయతీలో నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారన్నారు. రామచంద్రాపురంలో సర్పంచ్, పది వార్డు సభ్యులు, తిమ్మాపురంలో జి.పిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు నామినేషన్ పత్రాలను రామచంద్రాపురం పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారన్నారు. ఉప్పలపాడు జి.పిలో సర్పంచ్, పది వార్డు సభ్యులు, నర్సాతండా జి.పిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలను ఉప్పలపాడు పంచాయతీలో స్వీకరిస్తారన్నారు. వెంకటాపురం జి.పిలో సర్పంచ్, ఆరు వార్డు సభ్యులు, ఇసుకమేది జి.పిలో సర్పంచ్, ఆరు వార్డు సబ్యులు, మిర్యాలపేంట జి.పిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలను వెంకటాపురం పంచాయతీలో స్వీకరిస్తారన్నారు. వెంకట్రాంపురం జి.పిలో సర్పంచ్, పది వార్డు సభ్యులు, బాలాజీపేట జి.పిలో సర్పంచ్, పది వార్డు సభ్యులు, బాల్యతండా జి.పిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు, చర్లపల్లిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలను వెంకట్రాంపురం పంచాయతీలో స్వీకరిస్తారన్నారు. సంతులాల్‌పోడు తండాలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు, సింగారం జి.పిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు, నామాలపాడు జి.పిలో సర్పంచ్, ఎనిమిది వార్డు సభ్యులు, జగ్గతండా జి.పిలో సర్పంచ్, పది వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలను బయ్యారం ఎంపిడివో కార్యాలయంలో స్వీకరించనున్నట్లు తెలిపారు. మండలంలోని 29 గ్రామపంచాయతీ పరిధిలో 252వార్డు సభ్యులకు, 29 సర్పంచ్‌లకు ఆయా సెంటర్లలో అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించాలని అభ్యర్థులను కోరారు. ఇతర వివరాలకు కంట్రోల్ రూం నెంబర్: 9100817108ను సంప్రదించాలని జెడ్పి సీఈవో కోరారు. ఈ సమావేశంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిఓ చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

